జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 29 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 301 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from: GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# వారికి.. నో పదవులు!

- పార్టీని నమ్ముకున్న వారికే పదవులు
- నామినేటెడ్ పదవులు.. నేతలకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు
- ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి నామినేటెడ్ పోస్టులు వద్దు
- పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కాలి
- ఆబాధ్యత ఎమ్మెల్యేలు తీసుకోవాలి
- జూన్‌లోగా నామినేటెడ్ పదవులు భర్తీ
- 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలి
- మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు



అమరావతి

టీడీపీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జ్‌లతో సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. సీయూబీఎస్‌లో సభ్యులుగా ఉంటేనే నామినేటెడ్ పదవులకు సిఫారసులు చేయాలని నేతలకు సూచించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని... కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. చరిత్రలో తిరుగులేని విజయాన్ని అందించిన ప్రజలు, కార్యకర్తల ఆశలు తీర్చేందుకు, ఆకాంక్షల మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారికంటే.. ఎప్పటి నుంచో పార్టీలో ఉండి - మిగతా3లో



## కాంగ్రెస్ పార్టీకి మరో షాక్

- ఆప్‌కే ఆ కీలక మైనార్టీ నేత మద్దతు!
- కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షాల మద్దతు సమకూర్చుకోలేకపోతోంది.
- తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్ వర్గం సహా మరికొన్ని ఇండి కూటమి పార్టీలు కాంగ్రెస్‌ను కాదని ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు
- లౌకికవాదుల ఓట్లు చీలకుండా చూడాలి
- ఈ క్రమంలో ముస్లిం ఓటర్లంతా కేజ్రీవాల్‌కే ఓటేసి గెలిపించాలని అబ్జల్ పిలుపు



## జగన్ పాలనలో వైఫల్యాలు

- మంత్రి కందుల దుర్గేష్ హాట్ కామెంట్స్
- పభుత్వ పథకాలు పగడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపడతాం
- రాజధాని జిల్లాలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఉండటం జిల్లా అభివృద్ధికి మేలు జరుగుతుంది
- కౌలు రైతులకు కావాల్సిన రుణసదుపాయలపై బ్యాంకర్లతో మాట్లాడాం

గుంటూరు

జగన్ పాలనలోని వైఫల్యాల నుంచి ఏపీ కోలుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గుంటూరు జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించామని అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా - మిగతా3లో



## బీజేపీ విజయం కోసం హస్తినకు చంద్రబాబు

- ఆ నియోజకవర్గాల్లో చక్రం తిప్పనున్న సీఎం
- న్యూఢిల్లీలో తెలుగు వారు అత్యధికంగా నివసించే ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థులను మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేయనున్నారు.
- ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలంటూ సీఎం చంద్రబాబు నాయుడును బీజేపీ అగ్రనాయకత్వం ఆహ్వానించిన సంగతి తెలిసిందే.

అమరావతి

దేశ రాజధాని న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రచారం చేయనున్నారు. బీజేపీ అభ్యర్థుల తరఫున ఆయన ఈ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన న్యూఢిల్లీలో తెలుగు వారు అత్యధికంగా నివసించే ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థులను మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలంటూ సీఎం చంద్రబాబు నాయుడును బీజేపీ అగ్రనాయకత్వం - మిగతా3లో

## 31 నుండి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- రెండు విడుతలుగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు
- 31న ప్రసంగించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ
- తొలి విడత 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి
- ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడుతారు





## అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు

- 'ఏది సరైన పనో' ప్రధాని నరేంద్ర మోదీ అదే చేస్తారు
- ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌ను సందర్శించే అవకాశం ఉంది
- చైనా భారీగా టారిఫ్‌లు విధిస్తుంటుంది
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

# అస్తవ్యస్తంగా నాడు - నేడు

- జగన్ నాడు నేడు.. అసలు రహస్యం చెప్పిన కేంద్రం
- నాడు - నేడు కార్యక్రమంతో విద్యా ప్రమాణాలు దిగజారాయి
- అందుకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ బహిర్గతం
- నాటి అధికారులు చేసిన నిర్వాకాల వల్ల విద్యా వ్యవస్థ ఏ విధంగా కుదేలైందో గణాంకాలతో సహా సదరు నివేదిక




న్యూఢిల్లీ

గత వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో ఎంతో ఆర్భాటంగా నిర్వహించిన నాడు - నేడు కార్యక్రమంతో విద్యా ప్రమాణాలు దిగజారాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమం లోని డొల్లతనాన్ని కేంద్రం బయట పెట్టింది. ఈ కార్యక్రమం పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించింది. అందుకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ మంగళవారం న్యూఢిల్లీలో బహిర్గతం చేసింది. గత ప్రభుత్వంలో నాటి అధికారులు చేసిన నిర్వాకాల వల్ల విద్యా వ్యవస్థ ఏ విధంగా కుదేలైందో గణాంకాలతో సహా సదరు నివేదిక వివరించింది. 2018 నుంచి 2024 వరకు విద్యా ప్రమాణాలను ఈ నివేదికలో పొందుపరిచింది. అయితే.. 2022 నుంచి 2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలు దిగజారినట్లు సదరు నివేదికలో పేర్కొంది. మరి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలకు లెక్కల్లో కూడికలు, తీసివేతలు వంటివి కూడా రావడం లేదని ఆ నివేదికలో సోదాహరణగా వివరించింది. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే 6 నుంచి14 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలు - మిగతా3లో

## భారత జాలర్లపై శ్రీలంక నేవీ కాల్పులు

- తీవ్రంగా స్పందించిన ఎంఈఏ
- ఈ ఘటనలో ఐదుగురు మత్స్యకారుల గాయాలు
- దీనిపై న్యూఢిల్లీలోని శ్రీలంక యాక్టింగ్ హైకమిషనర్‌కు సమన్లు పంపిన భారత్
- తీవ్ర నిరసన వ్యక్తం చేసిన ఇండియా
- శ్రీలంక, భారత్ మధ్య ఉన్న జాలర్ల సమస్యను పరిశీలించాలని విదేశాంగ శాఖ ప్రకటన



# అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు

**వాషింగ్టన్ :** అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు సాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలియజేశారు. 'ఏది సరైన పనో' ప్రధాని నరేంద్ర మోడీ అదే చేస్తారని అన్నారు. ఫ్లోరిడా నుంచి జాయింట్ బేస్ ఆంద్రూస్‌కు తిరుగు ప్రయాణంలో ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌ను సందర్శించే అవకాశం ఉందని కూడా ఆయన ప్రకటించారు. విడిగా ఉభయ అధినేతల మధ్య ఫోన్ కాల్ గురించిన ఒక నివేదికను వైట్ హౌస్ చదువుతూ, మోడీతో ట్రంప్ 'ఉత్పాదక' ఫోన్ కాల్ చేశారని, భారత్, యుఎస్ మధ్య 'న్యాయమైన' ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు, ప్రగాఢ సహకారం దిశగా సాగాలని ట్రంప్ కోరారని తెలియజేసింది.కాగా సోమవారం ఫ్లోరిడా రిట్రీట్‌లో హౌస్ రిపబ్లికన్లతో అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ, అమెరికాకు 'హాని కలిగించే' దేశాలపై యుఎస్ టారిఫ్‌లు విధించగలదని చెప్పారు. ఆయన ఈ సందర్భంగా అధిక టారిఫ్ దేశాలుగా చైనా, ఇండియా, బ్రెజిల్‌లను ప్రస్తావించారు. 'మనకు నిజంగా హాని కలిగిస్తున్నారని



భావించే బాహ్య దేశాలు, బాహ్య వ్యక్తులపూ మనం టారిఫ్‌లు విధించబోతున్నాం. ఇతరులు ఏమి చేస్తున్నారో చూడండి. చైనా భారీగా టారిఫ్‌లు విధిస్తుంటుంది. భారత్, బ్రెజిల్, అనేక ఇతర దేశాలు కూడా. కనుక మనం అమెరికా ఫస్ట్ అనే విధానాన్ని పాటించబోతున్నందున దానిని ఇక ఎంత మాత్రం జరగనివ్వం' అని ఆయన చెప్పారు. ఇది ఇలా ఉండగా, తమ ఫోన్ కాల్‌తో ఉభయ అధినేతలు మోడీ యుఎస్ పర్యటన ప్లాన్ల గురించి కూడా చర్చించారని వైట్ హౌస్ ఆ నివేదికలో తెలియజేసింది. ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు 'అక్రమ వలసదారులను తిరిగి తీసుకోవడానికి ఆయన (మోడీ) అంగీకరించారా' అని ట్రంప్‌ను ప్రశ్నించారు. 'ఆయన (మోడీ) ఏది సరైనదో అదే చేస్తారు.మేము చర్చించుకుంటున్నాం' అని ట్రంప్ తెలిపారు. 'నేను ఆయనతో సోమవారం ఉదయం సుదీర్ఘ ఫోన్ కాల్ జరిగింది. ఆయన వచ్చే నెల, బహుభా ఫిబ్రవరిలో వైట్ హౌస్‌కు రానున్నారు. మాకు భారత్‌తో ఎంతో మంచి అనుబంధం ఉంది' అని ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో చెప్పారు. సోమవారం మోడీతో జరిపిన ఫోన్ కాల్‌పై ఒక ప్రశ్నకు అధ్యక్షుడు ఆ విధంగా సమాధానం ఇచ్చారు. ప్రధానితో ఫోన్ కాల్ వివరాల గురించి విలేకరులు ప్రశ్నించినప్పుడు 'మోడీతో ఫోన్ కాల్‌లో) ప్రతిదీ ప్రస్తావనకు వచ్చింది' అని ట్రంప్ సమాధానం ఇచ్చారు. ట్రంప్ 2.0 సమయంలో యుఎస్‌కు ప్రధాని మోడీ తొలి పర్యటన ఆ ఫోన్ కాల్‌లో ఖరారైంది. అధ్యక్షుడుగా ట్రంప్ చివరి విదేశీ పర్యటన ఆయన మొదటి హయాంలో భారత్‌లో జరిగింది.

# కాంగ్రెస్ పార్టీకి మరో షాక్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు సమీపిస్తున్న వేళ.. కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షాల మద్దతు సమకూర్చుకోలేకపోతోంది. ఇప్పటికే ఇండియా కూటమిలో భాగస్వామ్యపక్షాలైన సమాజ్‌వాదీ, తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్ వర్గం సహా మరికొన్ని ఇండి కూటమి పార్టీలు కాంగ్రెస్‌ను కాదని ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ప్రకటించాయి. ఇప్పుడు ముస్లిం ఓటర్లలో పట్టున్న 'ఆలిండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్' అధినేత మౌలానా బద్రుద్దీన్ అజ్మల్ కూడా కాంగ్రెస్‌ను కాదని ఆప్ వైపు నిలిచారు. లౌకికవాదుల ఓట్లు చీలకుండా చూడాలని, ఈ క్రమంలో ముస్లిం ఓటర్లంతా కేజ్రీవాల్‌కే ఓటేసి గెలిపించాలని అజ్మల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో సందేశాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇప్పటికే మిత్రపక్షాల్లో ఒక్కొక్క పార్టీ కాంగ్రెస్‌ను కాదని ఆప్‌కు మద్దతు ప్రకటిస్తుండగా.. మైనారిటీ ఓట్లపై ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు అజ్మల్ ప్రకటన మరొక శరాఘాతంగా మారింది. దేశంలో పరిస్థితులు అత్యంత సమస్యాత్మకంగా ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో సెక్యులర్ ఓట్లను విభజించవద్దని అజ్మల్ వారించారు.



**ద్విముఖ పోరుగా మార్చే వ్యూహం!**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీల్లో భారతీయ జనతా పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ కూడా ఉంది. పూర్తిగా పట్టణ ప్రాంత ఓటర్లు ఢిల్లీలో ఒకప్పుడు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతుతో దేశవ్యాప్తంగా కొంత పుంజుకున్న కాంగ్రెస్.. ఆ తర్వాత హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో పరాభవాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనైనా గెలుపొంది, తన పూర్వవైభవాన్ని చాటుకోవాలని తహతహలాడింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేసిన ఆమ్ ఆద్మీ పార్టీకి వ్యతిరేకంగా బరిలోకి దిగి గెలుపు కోసం శ్రమిస్తోంది. కాంగ్రెస్ ప్రయత్నాలతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ముక్కోణపు పోటీగా మారాయి. ముస్లిం మైనారిటీలు, దళిత వర్గాల్లో పట్టున్న కాంగ్రెస్ పార్టీ.. ఆ వర్గాలు ఎక్కువ సంఖ్యలో నివసించే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అయితే ఇది పరోక్షంగా భారతీయ జనతా పార్టీకి కలిసొచ్చే అంశంగా మారింది. ముస్లిం మైనారిటీ, దళిత ఓట్లను కాంగ్రెస్ పార్టీ చీల్చితే.. మిగతా ఓట్లలో మెజారిటీ ఓట్లను బీజేపీ కైవసం చేసుకోవడం సులభతరమవుతుంది. ఒకవేళ ఈ వర్గాలు ఆమ్ ఆద్మీ పార్టీ వెంట నిలిస్తే.. బీజేపీ గెలుపు కష్టతరమవుతుంది. ఈ పరిస్థితిని గ్రహించిన ఇండి-కూటమి పార్టీలు.. కాంగ్రెస్ ప్రయత్నాలను బహిరంగంగా విమర్శించకపోయినా.. తమ మద్దతు కేజ్రీవాల్‌కు ప్రకటించి ముక్కోణపు పోటీని కాస్తా ద్విముఖ పోరుగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయి. తద్వారా ఆప్ విజయావకాశాలను దెబ్బతీయకుండా కాపాడాలని చూస్తున్నాయి. అస్సాం నేత బద్రుద్దీన్ అజ్మల్ ప్రకటన ఈ కోవలోనిదేనని అర్థమవుతోంది.

**ముస్లిం ఇలాఖాలో మజ్లిస్ పార్టీ**

ముస్లిం సమాజంలో పాపులారిటీ ఉన్న ఆలిండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అడుగుపెట్టి తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దించారు. వారిలో సీఏఏ వ్యతిరేక అల్లర్ల కేసు నిందితుడు షిఫా ఉర్ రెహమాన్‌ను ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న ఓఖ్లా నియోజకవర్గం నుంచి బరిలోకి దించారు. పౌరసత్వ (సవరణ) బిల్లుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన జరిగిన షహీన్‌బాగ్ ఈ నియోజకవర్గం పరిధిలోనే ఉంది. ఇక్కడ ముస్లిం జనాభా పెద్ద సంఖ్యలో నివసిస్తోంది. మరోవైపు నార్త్ ఈస్ట్ ఢిల్లీలో ముస్తాఫాబాద్ నుంచి ఆప్ మాజీ కౌన్సిలర్ తాహిర్ హుస్సేన్‌కు ఎంఐఎం టికెట్ ఇచ్చింది. ఢిల్లీ అల్లర్ల కేసులో తాహిర్ హుస్సేన్ నిందితుడు. ఐబీ అధికారి అంకిత్ శర్మ హత్య కేసులో జైల్లో ఉన్న ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వీలుకల్పిస్తూ.. కోర్టు 12 గంటల కస్టడీ పేరోల్ మంజూరుచేసింది. జైల్లో ఉన్న షిఫా ఉర్ రెహమాన్ తరఫున ఆయన భార్య నూరీన్ ఫాతిమా ప్రచారం చేస్తుండగా.. తాహిర్ హుస్సేన్ తరఫున షమా అంజుమ్ కూడా ప్రచారం చేస్తోంది. తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అసదుద్దీన్ ఓవైసీ కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తన సహజశైలిలో రెచ్చగొట్టే ప్రసంగాలతో ముస్లిం ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. జైల్లో ఉన్న నేతల తరఫున ఆడవాళ్లు చేస్తున్న ప్రచారం సెంటిమెంటును రాజేస్తోంది. మొత్తంగా ఈ రెండు ముస్లిం మెజారిటీ నియోజకవర్గాల్లో మజ్లిస్ పార్టీ ప్రచారంలో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. దీంతో ఈ %ూ×వీ×వీ% పోటీలో ఉన్నచోట ఆ పార్టీకి, లేనిచోట ఆమ్ ఆద్మీ పార్టీకి అన్న చందంగా ముస్లిం ఓటర్ల మనోగతం మారిందని కొందరు రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే ఢిల్లీలో గెలుపు ఎలాగూ సాధ్యం కాదని గ్రహించిందో.. మరే కారణమో.. కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో జోరు తగ్గించింది. తద్వారా ఎన్నికల్లో ముక్కోణపు పోటీ పరిస్థితిని నివారించి బీజేపీ విజయావకాశాలను దెబ్బతీయాలని చూస్తున్నట్టుగా అర్థమవుతోంది.

**ఢిల్లీలో ఎస్పీ, టీఎంసీ ప్రచారం**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు మద్ధతు ప్రకటించిన సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అర్వింద్ కేజ్రీవాల్‌తో కలిసి జనవరి 30న ఢిల్లీలో ఉమ్మడి రోడ్‌షో నిర్వహించనున్నారు రితాల నియోజకవర్గంలో వారి రోడ్ షో జరుగుతుందని తెలుస్తోంది. ఎస్పీకి చెందిన పలువురు ఎంపీలు కూడా ఆప్ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ శతృఘ్న సిన్హా ఢిల్లీలో ఆప్‌కు మద్ధతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. జనవరి 31న శతృఘ్న సిన్హా ప్రచారం చేస్తారని ఆప్ వర్గాలు తెలిపాయి. కాగా ఢిల్లీ అసెంబ్లీని 70 స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో ఎన్నికల నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2020 ఎన్నికల్లో ఢిల్లీలోని మొత్తం 70 స్థానాల్లో 62లో ఆప్ గెలుపొందగా.. 8 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది.

## మహాకుంభమేళా వేళ.. అయోధ్యకు పోటెత్తుతున్న భక్తులు..

# ఒక్క రోజే 25 లక్షల మంది దర్శనం

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా కొనసాగుతోంది. గంగా, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. మహాకుంభమేళా వేళ యూపీలోని ప్రఖ్యాత ప్రదేశం అయోధ్యకు కూడా భక్తులు పోటెత్తుతున్నారు. అయోధ్య రామ మందిరాన్ని సందర్శిస్తున్నారు. ముఖ్యంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున అయోధ్యలోని రామ మందిరాన్ని 25 లక్షల మందికిపైగా భక్తులు సందర్శించినట్లు ఆలయ ట్రస్ట్ తెలిపింది. భక్తులు రామ్ లల్లాతోపాటు హనుమాన్‌గర్హి ఆలయాన్ని సందర్శిస్తున్నట్లు పేర్కొంది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు వస్తున్న భక్తులు అటునుంచి అయోధ్యకు వస్తున్నట్లు తెలిపింది. కాగా, భక్తుల రాకతో అయోధ్యా నగరి రద్దీగా మారింది. మరోవైపు రానున్న రోజుల్లో అయోధ్యకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రద్దీ దృష్ట్యా రామ మందిరం, హనుమాన్ గర్హి ఆలయాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించింది.

**15 కోట్ల మంది పుణ్య స్నానాలు**

త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నారు. ఇప్పటికే 15 కోట్ల మంది మహాకుంభ్‌లో అమృత స్నానాలు చేశారు. అయితే రేపు మౌనీ అమావాస్య సందర్భంగా .. కుంభమేళాకు ఒక్క రోజే సుమారు పది కోట్ల మందికిపైగా వచ్చే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. దీని కోసం యూపీ సర్కారు భారీగా ఏర్పాట్లు చేస్తున్నది. గడిచిన 17 రోజుల్లో ప్రతి రోజూ సుమారు కోటి మంది వరకు పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. బుధవారం మౌనీ అమావాస్య కోసం భారీ ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం పేర్కొన్నది.



**మౌనీ అమావాస్య ప్రత్యేకతేంటి..**

మౌనీ అమావాస్య రోజున నదీ స్నానం విశేషమైంది. మహాకుంభమేళాలో అమావాస్య రోజున నిర్వహించే స్నానాన్ని అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో రేపు ఉదయం 6.45 నిమిషాలకు .. త్రివేణి సంగమంలో స్నానం ఆచరించే భక్తులపై పూలవర్షం కురిపించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. షాహి స్నానం నిర్వహించే తేదీల్లో.. నాగ సాధువులు, అకాడాలు భారీ ర్యాలీగా నదీ తీరానికి చేరుకుం టారు. అమృత స్నాన దినాల్లో అదే ఆకర్షణీయమైంది. అయితే సూర్యుడు, చంద్రుడు, బృహస్పతి.. ఒకే రేఖలోకి రావడం వల్ల.. పవిత్ర నదుల ఆధ్యాత్మిక శక్తి మరింత దిగ్విణీకృతం అవుతుందని భావిస్తారు. హిందూ క్యాలెండర్‌లోని మాఘ కృష్ణ అమావాస్య రోజున.. మౌనీ అమావాస్య వస్తుంది. అమృత స్నాన దినాల్లో.. మౌనీ అమావాస్య స్నానమే ప్రత్యేకమైందిగా భావిస్తారు. ఈ రోజున పవిత్ర నదీ జలం అమృతంలా మారుతుందని చెబుతుంటారు. మౌనీ అమావాస్యను సాధువులు స్నానం చేసే రోజు అని కూడా పేర్కొంటారు. సాంప్రదాయకర రీతిలో మౌనంగా మౌనీ అమావాస్య రోజున స్నానాన్ని ఆచరిస్తారు. జనవరి 28, 29, 30 తేదీల్లో ప్రయాగ్‌రాజ్‌లో స్కూళ్లకు సెలవు ప్రకటించారు.

## 31 నుండి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభం కానున్నాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. మంగళవారం విడుదలైన పార్లమెంటరీ బులిటెన్ ప్రకారం.. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడుతారు. అంతకుముందు రోజు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం తర్వాత అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి. పార్లమెంట్ సమావేశాలకు ముందురోజు జనవరి 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు ప్రతిపక్ష నాయకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు. రెండు సెషన్లలో పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. దాంతో పార్లమెంట్ ప్రతిష్ట దెబ్బతిందని.. ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్ష నాయకులు, ఇతర ఎంపీలు చర్చల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంట్ పని చేయడంతో పాటు చర్చలు జరుగుతాయన్నారు. ఈ సారి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సమతుల్య బడ్జెట్‌ను ప్రవేశపెడుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సారి బడ్జెట్ బాగుటుందని అందరూ ఆశిస్తున్నారని తెలిపారు.

## భారత జాలర్లపై శ్రీలంక నేవీ కాల్పులు



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన మత్స్యకారులపై శ్రీలంక నేవీ కాల్పులు జరపడంపై విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనలో ఐదుగురు మత్స్యకారులు గాయపడ్డారు. దీనిపై న్యూఢిల్లీలోని శ్రీలంక యాక్టింగ్ హైకమిషనర్‌కు భారత్ మంగళవారంనాడు సమన్లు పంపింది. తీవ్ర నిరసనను ఆయనకు తెలియజేసింది. శ్రీలంక తీరంలోని డెల్ఫ్ ఐలాండ్ సమీపానికి వెళ్లిన 13 మంది మత్స్యకారులను అక్కడి నౌకాదళం మంగళవారం తెల్లవారుజామున అడ్డుకుంది. పట్టుకునేందుకు కాల్పులు జరిగింది. ఈ కాల్పుల్లో ఇద్దరు భారత మత్స్యకారులు తీవ్రంగా గాయపడగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ఆ వివరాలను, న్యూఢిల్లీ తీసుకున్న చర్యలను ఎంఈఏ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇండియాలోని శ్రీలంక హైకమిషనర్‌ను ఈరోజు ఉదయం పిలిపించి తీవ్ర నిరసన తెలియజేసినట్టు పేర్కొంది. పడవలో 13 మంది మత్స్యకారులు ఉండగా, ఇద్దరు తీవ్రంగా గాయపడటంతో జాఫ్నా టీచింగ్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారని, స్వల్పంగా గాయపడిన మరో ముగ్గురికి కూడా చికిత్స జరుగుతోందని తెలిపింది. మరోవైపు, జాఫ్నాలోని భారత కాన్సులేట్ అధికారులు సైతం ఆసుపత్రికి వెళ్లి గాయపడిన మత్సకారులను పరామర్శించారు. వారికి, వారి కుటుంబాలకు అవసరమైన సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని కొలంబో లోని ఇండియన్ హైకమిషన్ సైతం శ్రీలంక విదేశాంగ శాఖ దృష్టికి తీసుకెళ్లింది. "ఎట్టి పరిస్థితుల్లోనూ బలప్రయోగం చేయడం ఆమోదయోగ్యం కాదు. ఈ విషయంలో ఇరు ప్రభుత్వాల మధ్య ఉన్న అవగాహనకు తూ.చ. తప్పకుండా పాటించాలి" అని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. కాగా, శ్రీలంక నౌకాదళం అరెస్టు చేసిన 13 మంది తమిళనాడు, కారైకాల్‌కు చెందిన మత్స్యకారులుగా తెలుస్తోంది.

## ఎంఐఎం అభ్యర్థికి కస్టడీ పెరోల్..
## రోజుకు 2 లక్షల డిపాజిట్



**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసుకునేందుకు ముస్తఫాబాద్ నియోజకవర్గం నుంచి ఏఐఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహమ్మద్ తాహిర్ హుస్సేన్‌కు సుప్రీంకోర్టు మంగళవారంనాడు కస్టడీ పెరోల్ మంజూరు చేసింది. ఆ ప్రకారం ప్రతిరోజూ పోలీసు ఎస్కార్ట్ మధ్యే జైలు నుంచి బయటకు వెళ్లి 12 గంటల సేపు ఆయన ప్రచారం చేసుకోవచ్చు. జనవరి 29 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకూ ఈ వెసులుబాటు కల్పించారు. కస్టడీ పెరోల్ కింద ఇద్దరు పోలీసు సిబ్బంది, జైలు వ్యాను, ఎస్కార్ట్ వాహనానికి అయ్యే ఖర్చు ఆయనే భరించాలని కోర్టు షరతు విధించింది. రోజుకు సుమారు 2 లక్షల చొప్పున రెండ్రోజుల అడ్వాన్స్ డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఢిల్లీ అల్లర్ల కేసు నిందితుడైన తాహిర్ హుస్సేన్ తన పార్టీ కార్యాలయానికి వెళ్లవచ్చని, తన నియోజకవర్గం ఓటర్లతో సమావేశం నిర్వహించుకోవచ్చని, అయితే కారవాల్ నగర్‌లోని తన సొంత ఇంటికి వెళ్లకూడదని కోర్టు ఆదేశించింది. తనపై ఉన్న పెండింగ్ కేసుల వ్యవహారంపై కూడా ఆయన మాట్లాడరాదని షరతు విధించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం కోసం కస్టడీ పెరోల్ ఇవ్వాలని తాహిర్ హుస్సేన్ సుప్రీంకోర్టును మంగళవారంనాడు కోరారు. ఎన్నికల ప్రచారం ముగిసేందుకు కేవలం నాలుగైదు రోజులే ఉన్నందున పోలీసు కస్టడీలో ప్రచారం సాగించేందుకు తన క్లయింట్‌ను అనుమతించాలని హుస్సేన్ తరఫు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ అగర్వాల్ అభ్యర్థించారు. అయితే ఈ విజ్ఞప్తిని తోసిపుచ్చాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదించారు. కోర్టు ఉపశమనం కలిగిస్తే ప్రతి ఒక్కరూ జైలు నుంచి నామినేషన్ వేస్తుంటారని అన్నారు. కాగా, తాత్కాలిక బెయిల్ కోరుతూ హుస్సేన్ చేసిన విజ్ఞప్తిని జనవరి 22న సుప్రీంకోర్టు నిరాకరించింది. ద్విసభ్య ధర్మాసనం పరస్పర విరుద్ధమైన తీర్పు ఇవ్వడంతో ఆయనకు బెయిల్ రాలేదు. దీనికి ముందు జనవరి 14 నామినేషన్ వేసేందుకు ఢిల్లీ హైకోర్టు ఆయనకు కస్టడీ పెరోల్ ఇచ్చింది. 2020 ఫిబ్రవరి 24న ఢిల్లీలో జరిగిన అల్లర్లలో 53 మంది ప్రాణాలు కోల్పోగా, ఇంటెలిజెన్స్ బ్యూరో స్టాఫర్ అకింత్ శర్మ మృతికి సంబంధించిన కేసులో హుస్సేన్ నిందితుడిగా ఉన్నారు.

# వారికి.. నో పదవులు!

-మొదటిపేజీ తరువాయి

పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చి చెప్పారు. పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని తెలిపారు. దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యూబ్స్ (క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్) విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ఇందులో చర్చించారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలని తేల్చి చెప్పారు

**ఆ ప్రచారాన్ని ఎండగట్టండి...**

ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వద్దకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. ప్రభుత్వ పని తీరును నిరంతరం పర్యవేక్షించుకుంటూ, మెరుగుపరుచుకుంటూ పనిచేయాలని నిర్దేశించారు. ఏడు నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామని.. ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని తెలిపారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని... ఈ విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలని ఆదేశించారు. గత 5 ఏళ్లు కార్యకర్తలు తిరుగులేని పోరాటం చేశారని.. వారి కష్టం



ఫలితమే మొన్నటి ఎన్నికల విజయమని చెప్పుకొచ్చారు. కార్యకర్తలను ఎప్పుడూ గౌరవించుకోవాలని... ఎన్నికలు అయిపోయాయి తాను ఎమ్మెల్యే, ఎంపి అయిపోయాను అని ఎవరూ భావించవద్దన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**అందులో మెంబర్‌గా ఉండాల్సిందే...**


వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యూబ్స్ (క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్) విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. పదవులు పొందే ప్రతి ఒక్కళ్లు పార్టీ స్ట్రక్చర్ అయిన క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్‌లో ఉండాలని... అలాంటి వారినే పదవుల కోసం నాయకులు సిఫారసు చేయాలని వెల్లడించారు. ఏ స్థాయి వారు అయినా క్యూబ్స్‌లో మెంబర్‌గా ఉండాలన్నారు. 214 మార్కెట్ కమిటీలు ఉన్నాయని 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని.. రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామని చెప్పారు. జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు పూర్తి చేస్తామని తెలిపారు. పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని.. దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని సీఎం అన్నారు.

**ఆ బాధ్యత ఎమ్మెల్యేలదే...**

మెంబర్‌షిప్ బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. మంత్రులు.. జిల్లాల్లో ఎమ్మెల్యేలతో కూర్చుని పార్టీ అంశాలపై చర్చించాలని.. సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. నరేగా పెండింగ్ బిల్లులు చెల్లించేలా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పని చేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే... ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పని చేసిన వారిని నేతలు ప్రోత్సహించాలని అన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్మకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే అని స్పష్టం చేశారు. ప్రజల్లో సంతృప్తి ఉండాలని.. భవిష్యత్‌పై నమ్మకం, భరోసా కలగాలని ఇదే కూటమి ప్రభుత్వ విధానమన్నారు. ఇప్పుడు ప్రజలకు ఏం చేస్తామని... భవిష్యత్ లో ఏం ఇస్తాం అనేది ప్రజలకు పార్టీ నేతలు వివరించాలన్నారు. పథకాలన్నీ ఇస్తామని... వైసీపీ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాని నేతలకు తెలియజేశారు. ఇప్పటికే వ్యవస్థలను గాడిలో పెట్టామని... రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# అరకు ఉత్సవ్ కోసం.. భారీగా నిధుల విడుదల

అమరావతి: అరకు వెళ్లే పర్యాటకులకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చలికాలంలో మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి అందాలను చూడటానికి పర్యాటకులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. శీతాకాలంలో అరకు లోయ అందాలు కనువిందు చూస్తుంటాయి. అయితే వీటిని చూసి సందర్శకులు మైమరిచిపోతుంటారు. అలాంటి వారి కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల తర్వాత మళ్లీ అరకు ఉత్సవ్ నిర్వహించడానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అరకు ఉత్సవ్ 2025 పేరిట ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టింది. అరకులో గిరిజన పండుగ చలి నిర్వహణ కోసం రూ.కోటి మంజూరు చేస్తూ పర్యాటక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 తేదీ వరకూ అరకు గిరిజన పండుగ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. అరకులో చలి పండుగతో పాటు ఫిబ్రవరి 23 తేదీ నుంచి 25 తేదీ వరకూ మారేడుమిల్లిలో పర్యాటక కార్యక్రమాలు నిర్వహించేందుకు అల్లూరి జిల్లా కలెక్టర్ అనుమతి కోరారు. ఈ మేరకు అరకు గిరిజన పండుగ నిర్వహించేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసింది. పులికాట్ సరస్సుకు వచ్చే ఫ్లెమింగో పక్షుల సందర్శన కోసం ప్రతి ఏడాది నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ కోసం కూడా రూ.కోటి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 31 నుంచి 3 రోజులపాటు అరకులో చలి పండుగ జరగనుంది. దీనికి సంబంధించి చలి



ఉత్సవం పేరుతో ప్రభుత్వం పోస్టర్లు విడుదల చేసింది. జిల్లా కలెక్టర్, అధికారులు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ అరకు లోయకు చేరుకుని చలి పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. దేశంలోని గిరిజనుల సాంప్రదాయాలు, ఆచారాలను ఉత్సవాల ప్రాంగణంలో ప్రదర్శించేందుకు అనుమతిచ్చారు. స్టాల్స్ ఏర్పాటు చేయడానికి పలు స్థలాలను కేటాయించారు. జనవరి31న ఈ చలి పండుగకు ముందు, మారథాన్, స్పోర్ట్స్ ఈవెంట్‌లు.. పెయింటింగ్, రంగోలిలో పోటీలు కూడా నిర్వహించేలా ప్రభుత్వం రూపకల్పన చేపట్టింది.

# మెజార్టీ రాజ్యసభ సభ్యులు బీజేపీలోకేనా

**విజయవాడ :** 2019లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన నాలుగైదు నెలల తరవాత చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళ్లారు.ఆయన అలా వెళ్లడం ఆలస్యం ఇటు.. ఒక్క కనకమేడల రవీంద్ర తప్ప మిగతా రాజ్యసభ సభ్యులంతా బీజేపీలో విలీనమయ్యారు. వారు ఆషామాషీ వ్యక్తులు కాదు. చంద్రబాబుకు అత్యంత నమ్మకస్తులు అయిన సుజనా చౌదరి,సీఎం రమేష్, టీజీ వెంకటేష్ లాంటి వాళ్లు. వారిని చంద్రబాబే బీజేపీలోకి పంపించారని వైసీపీ నేతలు ఆరోపిస్తూ ఉంటారు. జగన్ కూడా పలుమార్లు అదే చెప్పారు. ఇప్పుడు సేమ్ అదే పరిస్థితి వైసీపీలో కనిపిస్తోంది. వైఎస్ జగన్ కుమార్తె గ్రాడ్యుయేషన్ కోసం లండన్ వెళ్లారు. విజయసాయిరెడ్డి హఠాత్తుగా రాజీనామా ప్రకటించారు. జగన్ తో మాట్లాడకుండా విజయసాయిరెడ్డి రాజీనామాలు చేసే అవకాశాలు లేవు. రాజ్యసభ సభ్యత్వంతో పాటు వైసీపీకి కూడా రాజీనామా చేశారు. అయితే తాను ఏ పార్టీలోనూ చేరనని వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. ఈ సందర్భంగా జగన్‌కు కృతజ్ఞతలు చెప్పారు అలాగే చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీ, అమిత్ షాల పేర్లను కూడా ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది. విజయసాయిరెడ్డితో వైఎస్ఆర్‌సీపీ ఎంపీల రాజీనామాలు ఆగే సూచనలు కనిపించడం లేదు. వైసీపీ తెర వెనుక రాజకీయాల్లో కీలకంగా మరికొందరు ఎంపీలు కూడా రాజీనామాలు చేస్తారని అంటున్నారు. మరో ఎంపీ అయోధ్య రామిరెడ్డి కూడా పదవికి రాజీనామా చేస్తారని అంటున్నారు. కానీ ఆయన తాను దావోస్‌లో ఉన్నానని వచ్చిన తర్వాత



మాట్లాడతానని చెబుతున్నారు. రాంకీ గ్రూపునకు యజమాని అయిన అయోధ్య రామిరెడ్డి జగన్ కు అత్యంత సన్నిహితుడు. ఆయన కొన్ని కీలక జిల్లాల వైసీపీ బాధ్యతలు చూసుకుంటూ ఉంటారు. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి లండన్ లో ఉన్న సమయంలో విజయసాయిరెడ్డి రాజీనామా నిర్ణయం తీసుకోవడం వ్యూహాత్మకమేనని భావిస్తున్నారు. పదవి కాలం ఇంకా మూడేళ్ల వరకూ ఉన్నా హఠాత్తుగా ఎందుకు పదవులు వదులుకుంటున్నారన్నది చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఇప్పుడు చేసే రాజీనామాల వల్ల ఆ పదవులన్నీ కూటమికే దక్కుతాయి కానీ వైసీపీ ఖాతాలో పడే అవకాశం లేదు. ఇప్పటికే వైసీపీ నుంచి ముగ్గురు రాజీనామా చేశారు. ఆ ముగ్గురిలో ఇద్దరు బీజేపీలో చేరి మళ్లీ ఎంపీలయ్యారు. మరొకరు టీడీపీలో చేరినా రాజ్యసభ సీటు వద్దనుకున్నారు. దాంతో ఆ సీటును సానా సతీష్ కు ఇచ్చారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి, రాజీనామా చేస్తే ఆ సీటు ఖచ్చితంగా కూటమి ఖాతాలోకి పోతుంది. అయినా ఆయన రాజీనామా చేస్తున్నారంటే.. అంతర్గతం తీసుకున్న నిర్ణయం మేరకు తీసుకున్నారని అనుకోవచ్చు. అదే నిజమైతే.. ఒకరిద్దరు తప్ప వైసీపీకి ?ందరు ఎంపీలు రాజీనామాలు చేసే అవకాశాలు ఉన్నాయి. విజయసాయిరెడ్డి రాజకీయాలకు దూరమని చెబుతున్నారు. వైఎస్ కుటుంబంతో, జగన్ తో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఆయన వేరే పార్టీలో చేరకపోవచ్చు .

అయితే ఆయన చేరినా బీజేపీ చేర్చుకునే అవకాశాలు ఉండవు. ఎదుకంటే జగన్ అక్రమాస్తుల కేసులలో ఆయన సహ నిందితుడు. ఏ 2గా ఉన్నారు. ఇంకెవరైనా రాజీనామాలు చేసినా వారు బీజేపీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. విజయసాయిరెడ్డి రాజీనామా ఖచ్చితంగా జగన్ కు తెలిసే జరిగి ఉంటుందని అంటున్నారు. లేకపోతే ఆయనకు చెప్పకుండా రాజీనామా చేసేంత పెద్ద కారణం ఉండబోదని అనుకుంటున్నారు. బీజేపీకి రాజ్యసభ సభ్యుల అవసరం ఉంది. వైసీపీకి బీజేపీ గుడ్ లుక్స్ లో ఉండటం చాలా అవసరం. లేకపోతే పార్టీని కాపాడుకోవడం కష్టమవుతుంది. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. చంద్రబాబు పార్టీని కాపాడుకున్నట్లే తన పార్టీని కాపాడుకోవాలని అనుకుంటున్నారని భావిస్తున్నారు. ఏది నిజమన్నది భవిష్యత్ పరిణామాలు చెబుతాయి.

## జగన్ పాలనలో వైఫల్యాలు..

-మొదటిపేజీ తరువాయి



అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు.
క్షేత్రస్థాయిలో జరగాల్సిన అంశాలపై జలవనరులు, వ్యవసాయం, నగర అభివృద్ధిపై సమీక్ష చేశామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు పగడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. రాజధాని జిల్లాలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఉండటం జిల్లా అభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. రైతుకు సంపూర్ణ సహకారం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వంలో మూడు ప్రధాన పార్టీలు కలిసి సమష్టిగా పనిచేస్తున్నాయని చెప్పారు. కౌలు రైతులకు కావాల్సిన రుణసదుపాయలపై బ్యాంకర్లతో మాట్లాడామని అన్నారు. ప్రభుత్వంలో మూడు ప్రధాన పార్టీలు కలిసి సమష్టిగా పనిచేస్తున్నాయన్నారు. గుంటూరు నగర అభివృద్ధిపై కూడా కొన్ని సమస్యలు చర్చకు వచ్చాయని.. వాటిపై కూడా దృష్టి పెట్టి త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## అస్తవ్యస్తంగా నాడు - నేడు




-మొదటిపేజీ తరువాయి

2018లో 63.2 శాతం ఉంటే... 2024 నాటికి అది 61.8 శాతానికి పడి పోయిందని సోదాహరణగా విపులీకరించింది. ఇక15 – 16 ఏళ్ల పిల్లలు స్కూలు నమోదు శాతం సైతం 2018లో 9 శాతం నుంచి 2024లో 1.3 శాతానికి తగ్గిందని స్పష్టం చేసింది. అలాగే మూడో తరగతి చదివే పిల్లల్లో రెండో తరగతి టెక్స్ట్ బుక్ చదివే సామర్థ్యం ఉన్న వారు 2018లో 22.4 శాతం ఉంటే.. 2022లో అది10.4 శాతానికి పడిపోగా.. 2024లో మళ్లీ అది 15.7 శాతంగా నమోదైందని %ూాజు=% నివేదిక తెలిపింది. ఐదో తరగతి చదివే పిల్లల్లో రెండో తరగతి పుస్తకాలు చదివే సామర్థ్యం 2018లో 59.7 శాతం ఉండగా.. 2022లో అది 36.4 శాతానికి దిగజారిపోయిందని..అయితే అది 2024లో 37.7 శాతంగా ఉన్నట్లు పేర్కొన్న సదరు నివేదిక గణాంకాలతో సహా విశదీకరించింది. అదే విధంగా ఐదో తరగతి చదివే విద్యార్థుల్లో బాగాహారం చేయగలిగిన వారు 2018లో 39.3 శాతం మంది ఉండగా.. అది 2022లో 29.6 శాతంగా ఉందని... అదే విధంగా 2024లో 36.2 శాతానికి తగ్గిపోయిందని పేర్కొంది. మరోవైపు ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో కనీసం రెండో తరగతి పుస్తకాలు చదవగలిగే వారు 2018లో 78.2 శాతం నుంచి 2022లో 66.4 శాతానికి.. 2024లో 56.2 శాతానికి పడిపోయిందంటూ పలు విషయాలు ఈ నివేదికగా ద్వారా బహిర్గతం చేసింది.

## బీజేపీ విజయం కోసం హస్తినకు చంద్రబాబు..

-మొదటిపేజీ తరువాయి

ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 5వ తేదీన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. దీంతో దేశ రాజధాని ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజు మధ్యాహ్నానికి తెలియనుంది. మరోవైపు గతేడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సైతం సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మహారాష్ట్రలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. దీంతో బీజేపీ సీనియర్ నేత, మాజీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ మరోసారి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అలాగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం సీఎం చంద్రబాబుతో ప్రచారం నిర్వహించాలని భావించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలంటూ ఆయనను కోరింది. అదీకాక.. ఎన్డీయే కూటమిలో టీడీపీ, జనసేన పార్టీలు భాగస్వామ్య పార్టీలుగా ఉన్నాయి. దీంతో దేశ రాజధాని న్యూఢిల్లో తెలుగు ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటికే పలుమార్లు ఆమ్ ఆద్మీ పార్టీ వరుసగా గెలుపొందింది. దీంతో ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. అయితే గతేడాది ఢిల్లీ మద్యం కుంభకోణం మనీ లాండరింగ్ వ్యవహారంలో ఆయనను ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో ఆయనను తీహాడ్ జైలుకు తరలించారు. దాదాపు కొన్ని నెలల పాటు ఆయన జైల్లో ఉన్నారు. ఆయనకు షరతులతో కూడిన బెయిల్ కోర్టు మంజూరు చేసింది. దాంతో బయటకు వచ్చిన కేజ్రీవాల్.. తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ క్రమంలో పార్టీలోని సీనియర్ నేత, మంత్రి అతిషిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేశారు. అయితే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లర్లు వేసే ఓటు ద్వారా తన నిర్దోషత్వాన్ని నిరూపించుకొని.. మళ్లీ సీఎం పీఠాన్ని అధిష్టాస్తానంటూ కేజ్రీవాల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. మరి ఢిల్లీ ఓటరు ఎవరికి పట్టం కట్టేది తెలియాలంటే ఫిబ్రవరి 8వ తేదీ వరకు వేచి ఉండక తప్పదన్నది సుస్పష్టం.

## పార్టీ మార్పుపై వైసీపీ మరో ఎంపీ కీలక వ్యాఖ్యలు




**అమరావతి :** వైసీపీ కీలక నాయకుడు విజయసాయి రెడ్డి తన రాజ్యసభ సభ్యాత్వానికి రాజీనామా చేసి సంచలనం సృష్టించాడు. అదే బాటలో మరో ఎంపీ కూడా పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలపై వైసీపీ ఎంపీ అయోధ్యరామిరెడ్డి స్పందించారు. తాను పార్టీ మార్పు వార్తలు అవాస్తవమని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో అప్ అండ్ డౌన్స్ ఉంటాయని, ఎన్నికల్లో ఓడినప్పుడు వచ్చే ఒత్తిళ్లను తట్టుకుని నిలబడే వ్యక్తి అసలైన రాజకీయ నాయకుడని అన్నారు. ఎమ్మెల్సీలపై కూడా ఒత్తిడి ప్రభావం ఉంటుందని అన్నారు. విజయసాయి రెడ్డి ఎందుకు పార్టీకి రాజీనామా చేసిన విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. సాయిరెడ్డి ఒత్తిళ్లకు తలొగ్గే వ్యక్తి కాదు. ఆయన రాజకీయాలకు ఎందుకు దూరంగా ఉంటున్నారో ఆయన వ్యక్తిగతమని వెల్లడించారు. కష్టాలు వచ్చినప్పుడే పోరాటాలు చేయాలి. నిలబడాలి. అప్పుడే పార్టీ మనుగడ కొనసాగుతుందని అన్నారు. రాజకీయాల్లో నుంచి వచ్చిన వారికి కష్టాలు తెలుస్తాయి. ఇతర రంగాల నుంచి వచ్చిన వారికి ఆ కష్టాలు అంతగా తెలియవని పేర్కొన్నారు.

## సంపాదకీయం

# ఏడాది ముందే ముగిసిన చరిత్ర

నక్సల్ ఉద్యమం చివరి దశకు చేరుకుంది. 2026 మార్చి నాటికి వారి కథ ముగించేస్తాం" ఈ మధ్య కాలంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఇవి. కానీ జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అంతకంటే ముందే మావోయిస్టు ఉద్యమాన్ని అణిచేసే పనిలో కేంద్ర బలగాలు ఉన్నట్టు కనిపిస్తోంది. కొత్త ఏడాది వచ్చి 20 రోజులు పూర్తికాకముందే రెండు ఎన్‌కౌంటర్లలో 40 మంది మావోయిస్టులు మృత్యువాత పడ్డారు. తాజాగా జరిగిన ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 16 మంది చనిపోయారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి, గుడ్డూ లాంటి వాళ్ళు ఉన్నారు. ఇది మావోయిస్టులకు చావు దెబ్బగా చెప్పవచ్చు.కోబ్రా, అఖీఖఈ దళాలతో పాటు లొంగిపోయిన మాజీ నక్సలైట్స్‌కు శిక్షణనిచ్చి మావోయిస్టులపైకి ప్రయోగించడం భద్రతా దళాలకు ప్లస్ అయింది. దండకారణ్యంలోని అణువణువు తెలిసిన ఈ మాజీ నక్సలైట్లను ముందు పెట్టి భద్రత దళాలు వేట కొనసాగిస్తున్నాయి. దాదాపు 1000 మంది సైనికులు పన్నిన పద్మవ్యూహంలో 60 మంది మావోయిస్టులు చిక్కుకుపోయినట్టు సమాచారం. ఎటువైపు తప్పించుకోకుండా వారికున్న అన్ని దారులు మూసేయడంతో నక్సలిజం చిక్కుకుపోతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు బలంగా ఉన్న మావోయిస్టులు ఇప్పుడు తుడిచిపెట్టుకుపోయారు. ఇక్కడ వారు చేసిన చివరి అతి పెద్ద ఆపరేషన్ అరకు ఎమ్మెల్యే కిడారు సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమా హత్యలే. ఇది జరిగి 7 ఏళ్లు దాటిపోయింది. ఆ ఘటన తర్వాత ఉత్తరాంధ్రలో పోలీసుల ఎదురుదాడి ఎక్కువ అవ్వడంతో యాఃలో మావోయిస్టులు ఖాళీ అయిపోయారు. ఆ హత్యలకు సూత్రధారి చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఒకప్పుడు కొన్ని ప్రాంతాల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టులు ఇప్పుడు నాయకులు లేక అల్లాడుతున్నారు. ఖీఐ, అజాద్ లాంటి వాళ్లు చనిపోయారు. గణపతి ఏమయ్యాడో తెలియదు. హిడ్మా అజ్ఞాతంలో ఉన్నాడు. మిగిలిన నాయకుల్లో కొందరు వృద్ధాప్యంతోనూ, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో మావోయిస్టులకి దిశానిర్దేశం చేసేవారు కరవయ్యారు. ప్రజల మద్దతు కోల్పోవడం. ఒకప్పుడు మావోయిస్టు ఉద్యమానికి పీడిత గ్రామాల మద్దతు ఉండేది. కాని ఇటీవల కాలంలో ప్రజలకు చట్టాలపై అవగాహన పెరగడం, ఎక్కడ ఏం జరిగినా ప్రభుత్వంలోని పెద్దల వరకు ఆ సమస్యను తీసుకెళ్లే అవకాశం ఉండడంతో అన్నలపై ఆధారపడాల్సిన అవసరం మారుమూల గ్రామాలకు కూడా లేకుండా పోయింది. దిశ లేని ప్రయాణం60 ఏళ్ల మావోయిస్టు ఉద్యమం చెప్పుకోవడానికి ఒకటి రెండు విజయాలు మినహా సాధించిందేమీ లేదనే అభిప్రాయం సామాన్యుల్లోకి వెళ్లిపోయింది. నేపాల్ లాంటి దేశాల్లో సైతం చివరికి తుపాకీ విడిచిపెట్టి ఓటింగ్ ద్వారా అధికారంలోకి రాగలిగారు వామపక్ష అతివాదులు. చాలా దేశాల్లో ఇదే పరిస్థితి ఉంది. మన దేశంలో మాత్రం మావోయిస్టు ఉద్యమానికి ఎండ్ పాయింట్ ఏంటి అన్నది వాళ్ల నాయకులే స్పష్టత ఇవ్వలేని పరిస్థితి ఉంది. పోలీసులు మావోయిస్టుల మధ్య జరుగుతున్న 60 ఏళ్ల రక్తపాతానికి అంతిమ అధ్యాయం ఏంటనేది ఎవరూ చెప్పలేరు. ఆగిపోయిన రిక్రూట్మెంట్లుఒకప్పుడు మావోయిస్టులు ఉన్నత విద్యాసంస్థల్లో చదివి నిరుద్యోగం, ప్రజా సమస్యల పట్ల ఆవేశం ఉన్న వారిని గుర్తించి తమ ఉద్యమంలోకి ఆహ్వానం పలికేవారు. కానీ ఇప్పుడు గ్లోబలైజేషన్ పుణ్యమా అంటూ ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక రంగంలో ఉపాధి పొందే ఛాన్సెస్ ఎక్కువగానే ఉన్నాయి. దానికి తోడు సంప్రదాయ కోర్సుల స్థానంలో ఇంటర్మీడియట్ నుంచే ఎంసెట్ అని ఐఐటీ అని స్టూడెంట్స్‌కి చదువు తప్ప మరో అంశం మీద దృష్టి పెట్టేంత టైం దొరకడం లేదు. పోటీ ప్రపంచంలో పరిగెట్టడం మినహా అతివాద ఉద్యమంలోకి అడుగుపెట్టే అంత టైం లేదు. దానితో బాగా చదువుకున్న విద్యావంతులు మావోయిస్టుల్లోకి రిక్రూట్ కావడం లేదు వేటాడేస్తున్న భద్రతా దళాలుఒకప్పుడు ఏదైనా ఎన్కౌంటర్ జరిగితే దాని మీద వంద ఎంక్వయిరీలు, ప్రజాసంఘాల పోరాటాలను పోలీసులు ఎదుర్కోవాల్సి వచ్చేది. అది ఎదురు కాలుల్లో భాగంగా జరిగిందని వారి నుంచి వివరణ వచ్చేది. రాజకీయ పార్టీలు కూడా వాటిపై స్పందించడానికి పెద్దగా ఇష్టపడేవి కావు. కానీ ప్రస్తుతం మావోయిస్టులపై జీరో టోలరెన్స్‌తో ఉన్నామని లొంగిపోవడం లేదాచచ్చిపోవడం తప్ప మరొక ఆప్షన్ లేదని కేంద్ర హోంమంత్రి స్థాయిలో డైరెక్ట్‌గా చెప్పేస్తున్నారు. అందుకే భద్రతా దళాలు మరింత వేగంగా చొచ్చుకుపోతున్నాయి. పెరిగిన సాంకేతిక సహాయంపోలీసులు, భద్రతా దళాలకు గతంలో ఎన్నడూ లేనంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. ఇన్‌ఫ్రారెడ్, నైట్ విజన్ కెమెరాలు, డ్రోన్లు వినియోగం కేంద్ర బలగాలకు బాగా ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా డ్రోన్ల సహాయంతో దట్టమైన అడవుల్లోనూ మావోయిస్టుల కోసం జల్లెడ పట్టేస్తున్నారు. మావోయిస్టులు మాత్రం ఇంకా చాలావరకు సంప్రదాయ ఆయుధాలతో పోరాడుతున్నారు. దీంతో భద్రతా దళాలదేపై చేయి అవుతోంది. అర్బన్ ఏరియా నుంచి కరువైన మద్దతు ఒకప్పుడు మావోయిస్టులకు అర్బన్ ఏరియాల్లో సైతం షెల్టర్స్ ఉండేవి. అలాంటి వాటిని ఉపయోగించుకునే గతంలో ఐపీఎస్ వ్యాస్, ఉమేష్ చంద్ర లాంటి ఆఫీసర్లను హత్య చేశారు నక్సలైట్లు. కానీ రాను రాను అర్బన్ ఏరియాల్లో మావోయిస్టులకు మద్దతు కరవైంది. షెల్టర్స్ మొత్తం పోలీస్ నిఘాలోకి వచ్చేశాయి. దానితో ఉన్న కొద్దిమంది నక్సలైట్లు రిమోట్ ఏరియాలకే పరిమితం అయిపోయారు. అలాంటివారిని వివిధ శాఖల భద్రత దళాలు సంయుక్తంగా వేటాడుతున్నాయి. ఇవన్నీ చూస్తుంటే అమిత్ షా చెప్పినట్టు మావోయిస్టు సాయుధ ఉద్యమం క్లైమాక్సు చేరినట్టే కనిపిస్తోంది.

# గిరిజన జాతర నాగోబా నేపథ్యం





నాగోబా జాతర ప్రపంచంలోని అతి పెద్ద గిరిజన జాతరల్లో ఒకటి. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నాగోబా జాతరలో సర్పజాతిని పూజించ డమే ఈ పండగ ప్రత్యేకత. ఈ అమావాస్య రోజు తమ ఆరాధ్య దైవమైన నాగోబా (శేష నారాయణమూర్తి) పురివిప్పి నాట్యమాడు తాడని గిరిజనుల నమ్మకం. అమావాస్య నాడు సరిగ్గా సాయంత్రం ఏడు గంటల నుంచి రాత్రి పన్నెండు గంటల మధ్య కాలంలో గిరిజన పూజారులకు తమ ఆరాధ్య దైవం ఆదిశేషువు కనిపిస్తాడనీ, వారందిం చే పాలు తాగి ఆశీర్వదించి అదృశ్య మవుతాడని గిరిజనులు విశ్వసి స్తారు. ఆదిమ గిరిజనుల్లో మేస్రం వంశీయుల ఆరాధ్యదైవం నాగోబా గోండుల దేవత. నాగోబా దేవాల యం ఆదిలాబాద్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ దగ్గర కెస్లాపూర్ గ్రామంలో ఉంది. కెస్లాపూర్‌లో జరిగే ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. కెస్లాపూర్ జనాభా 400కు మించదు. కాని పండగ నాడు లక్షలాది మందితో అది జనా రణ్యంగా మారుతుంది. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 4 వరకు నిర్ణీత రోజుల పాటు గిరిజ నులు ఈ పండుగ జరుపు కుంటారు. ఏటా పుష్యమాస అమావాస్య రోజున జాతర ప్రారంభ మవుతుంది. నాగోబాను కొలిస్తే పంటలు బాగా పండుతా యని, శాంతి విరాజిల్లుతుందని, రోగాలు మటుమాయమ వుతాయని గిరిజనుల నమ్మకం. నాగోబా చరిత్రను గోండు గిరిజనులు రకరకాలుగా చెప్పు కుంటారు. పూర్వం మేస్రం కుటుంబానికి చెందిన నాగాయి మోతి రాణికి నాగేంద్రుడు కలలో కనిపించి సర్పం రూపంలో ఆమె గర్భాన జన్మిస్తానని చెప్పాడని, ఆ కల నిజమైందని గోండుల నమ్మకం. సర్పరూపంలోని నాగేంద్రునికి తల్లి అంటే రాణి తన తమ్ముడి కూతురు గౌరీతో వివాహం జరిపించింది. అత్త ఆజ్ఞ మేరకు గౌరీ భర్తను బుట్టలో పెట్టుకొని గోదావరికి ప్రయాణం కాగా, ఒకచోట పాము ఉడుం రూపంలో కనిపించగా ఆ ఊరు ఉడుంపూరైందని చెపుతారు. ఆ తరువాత గౌరి ధర్మపురి వద్ద గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లగా ఆమెను చూసి నాగేంద్రుడు మనిషి రూపంలోకి మారాడని, అయితే పేరు ప్రతిష్ఠలు కావాలో, సంప్రదాయం కావాలో తేల్చు కోమ నగా గౌరి సంప్రదాయాలను లెక్క చేయక పోవడంతో తిరిగి పాముగా మారాడని కథ. ఆ తరువాత ఉడుంపూర్ నుంచి గరిమెల వరకు అతనికోసం వెతికిన గౌరి గోదావరి లోనే సత్యవసి గుండంలో కలిసి పోయిందని, నాగేంద్రుడు ఆమె వెంట ఉంచిన ఎద్దు రాయిగా మారిందని భక్తుల విశ్వాసం. ఆ తరువాత పెళ్ళి అయిన ప్రతి జంటకు నాగేంద్రుడి సన్నిధిలో పరిచయం చేయాలని (పేథికొరి యాక్) చెప్పి నాగేంద్రుడు కెస్లాపూర్ గుట్టల్లోకి వెళ్లిపోయాడని చెప్తుంటారు. అదే కెస్లాపూర్ గ్రామంగా మారి పోయింది. నాగేం ద్రుడు వెళ్లిన గుట్ట వద్ద నాగోబా దేవాలయాన్ని నిర్మిం చారు. ప్రతి ఏటా పుష్య మాసం అమావాస్య రోజున నాగేంద్రుడు ప్రత్యక్షమ వుతాడని గిరిజనుల నమ్మకం. నాగోబా దేవతకు పూజలు మేస్రం వంశీయులే నిర్వహిస్తారు. మేస్రం వంశం కింద 22 తెగలు వస్తాయి. ఏడుగురు దేవతలను కొలిచే వారంతా మేస్రం వంశీయుల కిందికి వస్తారు. మడావి, మర్సకోల, పుర్క, మేస్రం, వెద్మ, పంద్రా, పుర్వెత ఇంటి పేర్లు గలవారంతా మేస్రం వంశంలో వస్తారు. వృత్తుల ఆధారంగా 17 శాఖలుగా చీలిన మొస్త్రం వంశస్థులలోని కటోడా దివాకర్ గారికి , ఘాడియా సంకేపాయిలర్ వాడే శాఖల వారు కేస్లాపూర్ జాతరకు 16 రోజుల ముందు పుష్యమాస పౌర్ణమికి ఒక రోజు ముందు తమ కులదైవాన్ని పుష్య అమావాస్య రోజున అభిషేకించడానికి పవిత్ర గోదావరి జలం తేవడానికి కాలినడకన బయలుదేరి వెళతారు. కేస్లాపూర్‌కు సుమారు వంద కిలో మీటర్ల దూరంలో ఉన్న కలమడుగు మండలం సమీపాన ఉన్న గోదావరి నదిలో హస్తమడుగు వరకు అరణ్యం గుండా నడచి వెళ్లి గోదావరి జలం కలశంతో తీసు కుంటారు. హస్తమడుగులో గిరిజనుల పూర్వులు స్నానం చేస్తుండగా నాగదేవత ప్రత్యక్ష మయి దర్శన మయిందనే నమ్మకంతో అక్కడి జలాన్ని పవిత్ర జలంగా గిరిజనులు భావిస్తుం టారు. పుష్య పౌర్ణమినాడు మేస్రం వంశీయులు 20 మంది గిరిజనులు వెంటరాగా కొత్త కుండలతో కడెం మండలం లోని గొడిసిర్యాల పరిసర ప్రాంతాల్లో ప్రవహిస్తున్న గోదావరి జలాన్ని తీసుకు వచ్చేందుకు బయలు దేరుతారు. దీంతో జాతర ప్రారంభమైనట్టే. ఆ జలాన్ని తీసుకు రావడానికి కెస్లాపూర్ నుంచి గోదావరి దాకా కాలినడకన 80 కిలోమీటర్లు వెళ్తారు. కెస్లాపూర్ చేరుకొని జాతర ప్రాంగణంలోని గిరిజనులు చెప్పుకునే ప్రాశస్త్యం గల మర్రిచెట్టు కింద విడిది చేసి అమావాస్య రోజు రాత్రి నాగోబాకు కొత్త కుండల్లో గోదావరి నుంచి తెచ్చిన నీళ్లతో అభిషేకం చేస్తారు. తరువాతే క్షీరాభిషేకం చేసి గిరిజన ఆచారాల మేరకు పూజలు నిర్వహిస్తారు. జాతరకు వచ్చే మేస్రం వంశీయులు వేలాది మంది ఉన్నా వారు వంట చేసుకునేది మాత్రం 22 పొయ్యిల మీదే. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రహరీ గోడ లోపల, గోడకు చుట్టూ దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక అరలు (దుగుడు) ఉన్నాయి. ఆ దీపాల కాంతుల వెలుగులో 22 పొయ్యిల్లో మేస్రం వంశీయుల వంతుల వారిగా వంటలు చేసుకుంటారు. మిగితా జాతుల వారు ఎక్కడైనా వంట చేసుకోవచ్చు. ఇచ్చోడ మండలం సిరికొండలోని గుగ్గిల్ల వంశీయులు మాత్రమే నాగోబా కోసం కుండలు తయారు చేయడం ఆచారంగా వస్తోంది. పుష్యమాసంలో నెలవంక కనిపించిన తరువాత మెస్రం వంశీయులు ఎడ్ల బండ్లలో సిరికొండకు వస్తారు. అక్కడి గుగ్గిల్ల వంశస్థుడైన కుమ్మరి ఇళ్ళకు వెళ్లి, కుండలు తయారు చేయాలని కోరుతారు. వంటల కోసం రెండు పెద్ద కుండలు, (కాగులు), వాటిపై కప్పిపెట్టేందుకు పాత్ర (చిప్పలు), దీపాంతలు, నీటికుండలు కలిపి తయారీకి ఆర్డర్ ఇస్తారు. మేస్రం వంశీయులు ఈ కుండల్లోనే గంగా జలాన్ని తీసుకురావడమే కాకుండా, వంట చేసి జాతరలో భక్తులకు భోజనం పెడతారు. కేస్లాపూర్‌కు ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని ఇంద్రవెల్లిలో ఆగి, అక్కడ వెలిసిన ఇంద్రాదేవికి సామూహికంగా పూజలు జరుపుతారు. ఇక్కడి నుంచి కేస్లాపూర్ చేరి ఆలయానికి కొద్ది దూరంలో ఉన్న మర్రిచెట్టు కింద నాలుగు రాత్రులు, ఒక పాకలో మూడు రాత్రులు సామూహిక పూజలు జరిపి కేస్లాపూర్ మందిరానికి వాయిద్యాలతో ఊరే గిస్తూ తెచ్చి ఆలయం వద్ద ఉన్న మర్రి చెట్టుపై పవిత్ర జలకలశం భద్రపరిచి, పది కిలోమీటర్ల దూరం లోని సిరికొండ చేరుకుంటారు. సరిగ్గా పుష్య అమావాస్య రోజున కలశం భద్ర పరిచిన మర్రిచెట్టు దగ్గర బావినీరు మట్టి కలిపి ఒక పుట్టను తయారు చేసి ఆలయం పక్కన ఉన్న పూల మందిరాన్ని ఆ మట్టితో అలికి అమావాస్య అర్ధ రాత్రి కలశంలో ఉన్న జలంతో ఆలయంలో ఉన్న నాగదేవతను అభిషేకిస్తారు. గోదావరి నదినుంచి తెచ్చిన జలంతో నాగోబా విగ్రహాన్ని శుభ్ర పరుస్తారు. ఆలయాన్నంతా శుద్ధి చేస్తారు. బాజా భజంత్రీలతో ఆలయ ప్రాంగణంలో పూజా కార్యక్రమాలకు నిర్వహిస్తారు. ప్రత్యేక పూజ సమయంలో మొలకెత్తిన నవ ధాన్యాలను తెస్తారు. ఒక రాగి చెంబులో పాలను తీసుకుంటారు. నవ ధాన్యాలు, మొలకలు, పాలు అన్నిటికీ ఒక కొత్త రుమాలుతో కప్పి పుట్టపైన ఉంచుతారు. పుట్టమీది రుమాలు 'పైకెత్తినట్లు' కనిపిస్తే పూజా కార్యక్రమాలను ఆరంభిస్తారు. ఇప్పటికీ నాగ దేవుడు రాగి చెంబులోని పాలు తాగు తాడనే విశ్వాసం వారిలో ఉంది. మెస్రం వంశస్థుల్లో వివాహమైన నూతన వధువులను తప్పక కేస్లాపూర్‌లో నాగోబా దేవుని వద్దకు తీసుకెళతారు. ఆమె చేత ఆ దేవునికి పూజ చేయించి వధువును పరిచయం చేస్తారు. దీన్నే 'భేటింగ్ కీయ్‌వాల్' అంటారు. వధువులు ఇంటి నుంచి ఎడ్లబండి వెనుక వెదురు బుట్టలో పూజ సామాగ్రిని ఉంచుకుని, కాలినడకన బయలు దేరతారు. కేస్లాపూర్‌లోని నాగోబా గుడిని చేరుకుంటారు. పరిచయం చేయాల్సిన వధువులను 'భేటి కొరియాడ్' అని పిలుస్తారు. పూజలకు ముందు నాగోబా దేవుని దగ్గరకు వారిని తీసుకెళ్లి పరిచయం చేస్తారు. అక్కడి నుంచి శ్యాంపూర్ లోని (బోడుందేవ్) జాతర అయ్యాక ఎవరి గృహాలకు వాళ్లు వెళతారు. గతంలో మారుమూల గ్రామాలకు ఎలాంటి సౌకర్యాలు లేవు. నాగరి కులంటేనే ఆదివాసులు పరుగెత్తే వారు. గిరిజనుల వద్దకు అధికారు లెవరు వెళ్లేవారు కాదు. అప్పుడే భూమి కోసం, విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి కొమురం భీం మరణించాడు. ఈ సంఘటనతో ఉలిక్కిపడ్డ నిజాం ప్రభువులు గిరిజన ప్రాంతాల పరిస్థి తులు, గిరిజనుల స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు ప్రముఖ మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్ ను ఆదిలాబాద్ జిల్లాకు పంపగా, కొండలు, కోనలు దాటి వచ్చే గిరిజనుల సమస్యలను తెలుసు కొని పరిష్కరించేందుకు జాతరలో దర్బార్‌ను ప్రొఫెసర్ 1942లో మొదట నిర్వహించాడు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. జాతర చివరి రోజున జరిగే ఈ దర్బార్‌కు గిరిజన పెద్దలు, తెగల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతూ ఉంటారు. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్‌లో జనవరి 28 నుంచి 8 రోజుల వరకు నిర్వహించ నున్నారు. మెస్రం వంశీయుల పీఠాధిపతి వెంకట్‌రావ్ పటేల్, పెద్దలు చిన్ను పటేల్ ఆధ్వర్యంలో సంప్రదాయ పూజలు, కార్యక్ర మాలు, మెస్రం వంశీయులు నిర్వహించే మహా పూజలతో పాటు రోజువారీ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో వార్తాపత్రికలు!

ఉదయం తలుపులు తెరవగానే వార్తాపత్రిక శుభోదయం అంటూ ముడిచుకుపోయి పలకరిస్తుంది. ప్రతి రోజు ఉదయం వార్తల విందును వడ్డిస్తుంది. దినపత్రిక చూడని రోజు ఏదో తెలియని వెలితి వెంటాడుతుంది. వార్తాపత్రిక రాని వేళ మనసు నిలవదు, దినచర్య సజావుగా సాగదు. కాఫీ చప్పరిస్తూ పేపర్ చదివితే ఆ మజానే వేరు. దినపత్రిక ఉషోదయాన చదవడమనే అలవాటు ఉన్న వారు ఎందరో. ప్రజాస్వామ్య సౌధానికి, పార్లమెంటరీ వ్యవస్థకు 4వ పిల్లర్‌గా పిలువబడే మీడియా నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నది. ఇలాంటి పలు రకాల మీడియాల్లో వార్తాపత్రికలు ప్రముఖంగా నిలబడుతూ ప్రతి దినం ప్రపంచ వార్తలను మన కళ్ల ముందు ఉంచుతాయి. దేశ గళాలుగా పత్రికలు నిలుస్తున్నాయి. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య పటిష్టమైన వారధిగా పత్రికలు సేవలు చేస్తున్నాయి. అవినీతిని బయట పెట్టడం, అక్రమా ర్కుల భరతం పట్టడం, సమ్మిళిత అభివృద్ధికి ఉత్ప్రేరకంగా నిలవడం, పేదల పక్షాన నిలబడి పోరాడడం లాంటి ప్రధాన కర్తవ్యాలను నిర్వహిస్తున్న వార్తాపత్రికల మనుగడను నేటి డిజిటల్ సాంకేతిక వేదికలు మసకబార్చుతున్నాయి. భావ ప్రకటన స్వేచ్ఛకు ప్రతిరూపంగా వార్తాపత్రికలు నిలవాలి. నేటి ఆధునిక భారతంలో వార్తాపత్రికలు ప్రభుత్వాలకు వంత పలకడం, ఏదో ఒక పక్షాల నిలిచి వార్తలను తమకు అనుకూ లంగా రాయడం లాంటి పోకడలతో ప్రజల్లో వార్తాపత్రికల మీద ఉన్న సదాభిప్రాయాన్ని సన్నగిల్లేలా చేస్తున్నానే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. విలువలతో కూడిన నిష్పక్షపాత వార్తలను అందించే పత్రికలు రోజు రోజుకు తగ్గుతున్నాయనే అభిప్రాయం కూడా క్రమంగా బలపడుతున్నదని నిపుణులు, విశ్లేషకులు వాపోతున్నారు. మానవాళి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, సామాజిక న్యాయాలు, ప్రభుత్వ పాలనలో మంచి చెడ్డలు, పౌరసమాజాన్ని జాగృత పరచడం, పౌరులకు అవసర సమాచార వితరణ లాంటి ప్రధాన భూమికలు నిర్వహిస్తున్న నేటి వార్తాపత్రిక ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడంతో పాటు జర్నలిస్టులు, ఎడిటర్లు, పబ్లిషర్ల అమూల్య సేవలను ప్రస్తుతించడానికి ప్రతి ఏట 29 జనవరి రోజున మన దేశంలో "భారతీయ వార్తాపత్రికల దినోత్సవం(ఇండియన్ న్యూస్ పేపర్స్ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. భారతదేశంలో తొలిసారి జేమ్స్ ఆగస్టస్ హెక్కీ నాయకత్వంలో "హిక్కీస్ బెంగాల్ గెజిట్" అనే వారపత్రిక కలకత్తా నుంచి 29 జనవరి 1780న వెలువడింది. ఈ వార్తా పత్రిక నిష్పక్షపాతం గా, నిక్కచ్చిగా వార్తలను ప్రజలకు చేర్చడంతో భయపడిన నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1782లో దానిని రద్దు చేయడం కూడా జరిగింది. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, ప్రజల కు ప్రభుత్వాలకు మధ్య అనుసంధాన కర్తలుగా నిలవడం, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడడం, అవినీతి అక్రమాలు జరు గకుండా 'వాచ్‌డాగ్' వలె పని చేయడం, పేదల పక్షపాతిగా నిలవడం, సమయానుకూలంగా ప్రపంచ వార్తలను మన ఇంటికి/కంటికి/మనసు లోతుల్లోకి చేర్చడం, ప్రజలను బలోపేతం చేయడం, ప్రభుత్వాలు నిర్ణయాలను తీసుకోవడం లో సహకరించడం, ప్రజల బతుకు వెతలను వేలెత్తి చూపడం, ప్రజలను చైతన్యవంతం చేయడం లాంటి అనేక ప్రధాన ప్రయోజనాలను కలిగిస్తున్న వార్తాపత్రికలు మానవాళి నిత్యజీ వితంగా ఓ ప్రధానమైన భాగమై మన జీవితాలతో అవిభాజ్య మైన అనుబంధాలను కలిగి ఉన్నాయి. ఇలాంటి ప్రయోజనా లకు తోడుగా ప్రజలను విద్యావంతులుగా మార్చడం, చదివే కళను పెంచి పోషించడం, సమాచార జ్ఞాన నైపుణ్యాలను పెంచడం, పారిభాషిక పదకోశాలను పెంచడం, భాషపై పట్టు సాధించే సాధనాలుగా ఉపయోగం, సమకాలీన సమస్యలను లోతుగా విశ్లేషించడం, పౌరసమాజ మంచి చెడ్డలను బయట పెట్టడం, రహస్య చీకటి ఒప్పందాలను బయట పెట్టడం లాంటి పలు అదనపు ప్రయోజనాలను వార్తాపత్రికలు కలిగి ఉన్నాయి. పత్రికా స్వేచ్ఛయే ప్రజాస్వా మ్యం అని, జర్నలిజం లేకుండా నిజమైన స్వేచ్ఛరాదని తెలుసుకుందాం. సమ్మిళిత సామాజిక అభివృద్ధికి పత్రికలు ఉత్ప్రేరకాలు అని, వార్తాపత్రికలు ప్రజలకు అమూల్య సేవకు లని భావించాలి. డిజిటల్ టెక్నాలజీ వరదలో సంప్రదాయ వార్తాపత్రికల ఆదరణ క్రమంగా కొట్టుకుపోతున్నది. ఆన్‌లైన్ పత్రికలు, సోషల్ మీడియా పోస్టింగ్స్‌తో పాఠకుల్లో వార్తాపత్రి కల పట్ల దృష్టికోణం మారుతున్నది. క్షణాల్లో డిజిటల్ వేదికల్లో ప్రపంచ వార్తలు ప్రజలకు చేరుతున్నాయి. టీవీ చానెల్స్ 24 గంటల వార్తలతో పేపర్ చదవాలనే వాంఛ కూడా క్రమంగా తగ్గుతున్నది. వార్తాపత్రికల్లో ప్రకటనల రెవిన్యూ తగ్గడం, వినియోగదారుల అభిరుచులు మారడం, వార్తాపత్రికల మధ్య పోటీతత్వం పెరగడం, వార్తాపత్రికల ముద్రణ/నిర్వహణ ఖర్చులు పెరగడం, ప్రాంతీయ భాషలు పుట్టుకురావడం, డిజిటల్ వేదికలు ఏకీకరణ కాకపోవడం, వార్తాపత్రికపై నమ్మకాలు సన్నగిల్లడం, పర్యావరణ అంశాలు, ఎల్లో జర్నలిజం, కరోనా విపత్తు లాంటి సవాళ్ల నడుమ వార్తాపత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది, మారుతూనే ఉన్నది. రానున్న రోజుల్లో వార్తాపత్రిక మనుగడ సుసాధ్యం కావడానికి నిక్కచ్చి వార్తలను అందించడం, నాణ్యమైన సమాచారం చేరవేయడం, డిజిటల్ ఇంటిగ్రేషన్ సాధించడం, ప్రతిభావంతులైన నిజాయితీపరులు మాత్రమే విలేకరులుగా సేవలు అందించడం, తటస్థ పాత్రలో పత్రికలను నడపడం, పాఠకుల అభిరుచుల ఆధారంగా పత్రికల్లో సమయాను కూలంగా మార్పులు చేయడం, ప్రభుత్వాలు తమ ప్రకటనల తో ప్రోత్సహించడం, మెరుగైన ఖచ్చితమైన సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం లాంటి చర్యలు తీసుకోవడం పత్రికా యాజమాన్యాలకు తప్పనిసరి అని గమనించాలి. వేగవంతమైన డిజిటల్ నరుడికి పేపరు చదివే ఓపిక సన్నగిల్లడంతో సంప్రదాయ వార్తాపత్రికల మనుగడ ప్రమాదకరంగా మారుతున్నది. ఈ అంశాలన్నింటినీ పరిగణ నలోకి తీసుకొని "భారతీయ వార్తాపత్రికల దినోత్సవ" వేదికగా పౌర సమాజం పత్రికను ఆదరిస్తూ, అన్ని విషయాలను అంశాలను అవగాహన చేసుకుంటూ బాధ్యతగల పౌరులుగా నిలుద్దాం, మన వార్తాపత్రికలను మనమే కాపాడుకుందాం.

# బీజేపీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో దళితులే తగిన గుణపాఠం చెపుతారు.

మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డా. సి ఎం మంగరాజు.

దళితుల మధ్య విభేదాలు సృష్టించి లబ్ధి పొందాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో దళితులు తగిన గుణపాఠం చెపుతాని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సి.ఎం.మంగ రాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం అంబేద్కర్ విగ్రహంవద్ద మగరాజు అధ్యక్షతన సమావేశం మంగళవారం నిర్వహించారు.ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్బంగా మంగ రాజు మాట్లాడుతూ దేశం లో అంబేద్కర్ వారసుల మీద కుట్ర జరుగుతోందన్నారు. మాలలు గత కొన్ని సంవత్సరాలుగా దళితుల హక్కుల కోసం పోరాటం చేస్తుంటే,మందకృష్ణ మాదిగ కు సపోర్ట్ చేస్తూ అంబేద్కర్ వారసులని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.

స్వాతంత్ర వచ్చిన వెంటనే బాబు జగజ్జీవన్ రాం ను అడ్డుపెట్టుకొని, అప్పటి కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ ను అవమానించారని,

ఇప్పుడు మంద కృష్ణ ను అడ్డుపెట్టుకొని,రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి,ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లు తీసేయటానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

ఎన్నో ఏళ్లుగా దళిత ఉద్యమాలలోఉండి,దళితుల హక్కుల కోసం ఎనలేని పోరాటం చేసిన మాల సామాజిక వర్గానికి చెందిన కత్తి పద్మారావు,గద్దర్,గోరేటి వెంకన్న,బొజ్జ తారకం లాంటి గొప్పవారు ఉండగా,దళుతుల మధ్య చిచ్చు పెట్టి,తమ స్వార్ధ ఆర్థిక ప్రయోజనాల కోసం పనిచేస్తున్న మంద కృష్ణ కు కేంద్రం పద్మశ్రీ అవార్డు ఇవ్వడాన్ని మంగ రాజు తప్పుబట్టట్టారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బుడితి భీమారావు,తరపట్ల మోహన్ రావు,గోపి తదితరులు పాల్గొని మాట్లాడారు.

# 75 సంవిధాన్ గౌరవ్ అభియాన్ రాజ్యాంగ సమ్మాన్

**మెలియాపుట్టి జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో 75 వ సంవిధాన్ గౌరవ్ అభియాన్ రాజ్యాంగ సమిధాన్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లోతుగా సమస్యలను అధ్యయనం చేసి రాజ్యాంగం రచించారని ఈ 75 ఏళ్ల భారతదేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని గౌరవించింది లేదని ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే ఆయన గౌరవించి భారతరత్న అవార్డు అందించి ఆయనను గౌరవించిందని వివరించారు. ప్రపంచ దేశాలలో ఏ నాయకుడకు దక్కని గౌరవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు దక్కిందని, ఆయనకు దేశంలో ఉన్నన్ని విగ్రహాలు మరి ఏ రాజకీయ నాయకుడు లేవని అంత గౌరవప్రదమైన నాయకుడని వివరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పైడి వేణు గోపాల్, అట్టాడ రవి బాజీ, సేవ్వనా ఉమా మహేశ్వరి, చల్ల వెంకటేశ్వరరావు, బిర్లాంగి ఉమామహేశ్వరావు, దుర్గ గాంధీ, తదితరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కల్వర్టును మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడండి.




**మెలియాపుట్టి జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్** మెలియాపుట్టి మండలంలోని పర్లాకిమిడి-పలాస రహదారిలో మెలియాపుట్టిలో ఉన్న మహేంద్రతనయ బ్రిడ్జ్, సమీపంలో ఉన్న కల్వర్టు కోతకు గురవుతున్నది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అన్న భయంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అలాగే ఆంధ్ర ఒరిస్సా మధ్య రాకపోకలు కొనసాగించేందుకు ఇదే ప్రధానమైన రహదారి. కనీసం హెచ్చరిక బోర్డు కూడా లేకపోవడంతో ఏ నిమిషం ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టును మరమ్మతులు చేసి వాహనదారులు మరియు ప్రజల ప్రాణాలను కాపాడవలసిందిగా ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరిపురం ..




**పాతపట్నం జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్..** బిజెపి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిరిపురం తేజేశ్వర రావు, బిజెపి నాయకులతో కలిసి నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈయనతో పాటు బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వర రావు, నరసన్నపేట అసెంబ్లీ కన్వీనరు గొద్దు భాగ్యలక్ష్మి, కిల్లి లక్ష్మణరావు, చింతాడ భారతి, సురపతి కృష్ణారావు, పైలా కావ్య, జగన్మోహన్ తదితరులు ఉన్నారు.

## 366 రోజుల నిత్యఅన్న ప్రసాద వితరణ



366 రోజుల నిత్యఅన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఈ 365వ రోజున నా పుట్టినరోజు సందర్భంగా35 మందికి నిత్య అవసర వస్తువులు, స్వీట్, అన్నసమర్పణ చేయడం జరిగింది ఆ దేవుని దీవెనలు, నా శ్రేయభిలాషుల సహకారం తో మనం ఈ నిత్య అన్న దాన ప్రసాద వితరణ కార్యక్రమం దిగ్విజయంగ చేయడం జరిగింది ఇలానే మీ ప్రోత్సహం ఉంది మరి కొని కార్యక్రమం లో చేయాలనీ కోరుకుంటున్నాను

## పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని కలిసిన సిరిపురం.





**పాతపట్నం జనవరి28, ప్రజా జ్యోతి న్యూస్** బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన సిరిపురం తేజేశ్వరరావు మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా తేజేశ్వరరావును రామ్మోహన్ నాయుడు అభినందించారు. తేజేశ్వరరావు రామ్మోహన్ నాయుడును సత్కరించారు. బీజేపీ నాయకులు, శ్రేణులు ఏమైనా సమస్యలు విన్నవిస్తే పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని తేజేశ్వరరావు రామ్మోహన్ నాయుడుని కోరారు. కూటమి పార్టీల మధ్య సమన్వయము పై ఇరువురు చర్చించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పూడి తిరుపతిరావు, అట్టాడ రవి బాబుజీ, చల్లా వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు..

## బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సవితమ్మ ను కలిసిన ఎమ్మెల్యే కూన రవికుమార్

- కొత్తగా 2 బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ నిర్మాణానికి వినతి



**ఆమదాలవలస , జనవరి 28:** బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సవితమ్మ ను విజయవాడలో ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస పట్టణం, బూర్జ మండలంలో శిథిలా వ్యవస్థలో ఉన్నటువంటి 2 బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ ను కూల్చివేసి కొత్త హాస్టల్ నిర్మాణం చేయాలని , నియోజకవర్గంలో ఉన్న మరికొన్ని హాస్టల్లో మరమ్మతులు చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రతిపాదించిన పనులను వీలైనంత త్వరగా మంజూరు చేస్తామని మినిస్టర్ సవిత్రమ్మ హామీ ఇచ్చారు.

## తీమరలో జరుగుతున్న పశువైద్య శిబిరాన్ని సందర్శించిన సహాయ సంచాలకులు..




**పాతపట్నం జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్.** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పశు సంవర్ధక శాఖ ద్వారా నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పశుపోషకులు అందరూ వినియోగించుకోవాలని ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు కోరారు. మండలంలో తీమర గ్రామంలో జరిగిన పశువైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 20వ తారీకు నుండి 31 వ తారీకు వరకు నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పశుపోషకులు అందరూ వినియోగించుకొని మేలు పొందాలని కోరారు. శిబిరాల్లో గొ డ్డు మోతు పశు వులకు చికిత్సలు, సాధారణ వ్యాధులకు చికిత్సలు , దూ డలకు ఏలిక పాములు మందులు, గొర్రెలకు మేక లకు నట్టల నివారణ మందులు, మసూచి టీకాలు, వాళ్లకు కొక్కేర వ్యాధి టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరాల ద్వారా పాతపట్నం మరియు మెలియాపుట్టి మండలాల్లో ఇప్పటివరకు జరిగిన 32 శిబిరాల్లో 1338 8 మూగజీవాలకు సేవలు అందించినట్లు దాని ద్వారా 901 పశుపోషకులకు లబ్ది కలిగినట్లు చెప్పారు. తీ మర లో జరిగిన పశువైద్య శిబిరంలో సీది పశు వైద్యాధికారిని డాక్టర్ బి శ్రీవాణి సిబ్బంది గుణాలమ్మ, శ్యామ్, సుందర్, యశ్వంత్, రామ్మోహన్, కుమారి, మోహన్ కృష్ణ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## మినీ కమ్యూనిటీ భవనాన్ని మంజూరు చేసిన లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు..



**కోత్తూరు జనవరి 28 ప్రజాజ్యోతి న్యూస్..** కొత్తూరు మండల కేంద్రంలో అల్లు వీధిలోనీ స్ధానిక మహిళల విజ్ఞప్తి మేరకు మండల ప్రజా పరిషత్ గ్రాంట్ నుండి మహిళల కోసం మినీ కమ్యూనిటీ భవనాన్ని అల్లు వీధి లో మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేసిన వెంటనే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్ధానిక మహిళలు కోరినందున మంగళవారం నాడు లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు కొబ్బరికాయ కొట్టి అల్లు వీధిలో కమ్యూనిటీ భవనం స్లాబ్ పనులను ప్రారంభించారు, ఎప్పటినుండో కోరుకున్న భవనం ఇప్పటికి తులసిబాబు వల్ల నెరవేరిందని మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు.

## రామాలయ నిర్మాణానికి 25 వేల రూపాయలు వితరణ..



**కొత్తూరు జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీకాకుళం జిల్లా ,కొత్తూరు మండలం, పొన్నుటూరు కోలనీలో, పొన్నుటూరు గ్రామ పంచాయితీ ప్రజల సహకారముతో నిర్మించబడుచున్న శ్రీ కోదండ రామాలయం నిర్మాణమునకు, విగ్రహాలకు, పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు మాష్టారు 25 వేల రూపాయలు గ్రామ పెద్దలకు,గ్రామస్తులకు సమర్పించడం అయినది. ఈ సందర్భంగా రామరాజు మాష్టారు మాట్లాడుతూ-గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో, అందరి సహకారంతో ఇట్లాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు.మమ్మల్ని భాగస్వామ్యం చేసినందుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎద్దు చామంతి,సర్పంచ్ ప్రతినిధి ఎద్దు సంతోష్ కుమార్ , రిటైర్డ్ వి.ఆర్.ఓ. బలగ అప్పారావు నాయుడు, గ్రామ పెద్దలు వి. చంద్రశేఖర రావు ,జి .పవన్ కళ్యాణ్, జి.కృష్ణారావు, కె. తిరుమలరావు, పి .శేఖర రావు, కె. గోవిందరావు,గ్రామస్తులు పాల్గొన్నారు..

## అప్పలరాజు మాస్టారు పుస్తక వితరణ



**పాతపట్నం జనవరి 28 ప్రజాజ్యోతి న్యూస్...** పాతపట్నం లో స్థానిక ఆదర్శ పాఠశాలలో వృక్ష శాస్త్ర ఉపాధ్యాయుడు అప్పల రాజు మాస్టారు పాఠశాలలో నిర్వహిస్తున్న ఇంగ్లీష్ లాంగ్ లిట్ క్లబ్ కు మూడు వేల రూపాయలు విలువచేసే ఆక్సఫర్డ్ సిరీస్ ఇంగ్లీష్ పుస్తకాలను పాఠశాల ప్రిన్సిపాల్ కె. వి రత్నకుమారి చేతుల మీదుగా ఇంగ్లీష్ ఉపాధ్యాయు మంత్రి వెంకట రాజు మాస్టారు కి అందజేశారు.పిల్లలకు ఆంగ్ల భాష నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి సహాయం చేసే విలువైన పుస్తకాలను పాఠశాలకు వితరణగా అందజేసినందుకు అప్పలరాజు మాస్టారుకు ప్రిన్సిపాల్,ఇంగ్లీష్ డిపార్ట్మెంట్,ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# జిల్లాలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తే జిల్లా అభివృద్ధి

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** జిల్లాను అభివృద్ధి చేయడానికి అధికారులంతా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది సమావేశానికి వచ్చిన మంత్రులకు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆహ్వానం పలికారు సమావేశానంతరం ముగ్గురు మంత్రులు డిఆర్సి సమావేశంలో చర్చించిన అంశాల గురించి మీడియాతో మాట్లాడారు స్వర్ణాంధ్ర ప్రదేశ్-2017 నిర్దేశించిన లక్ష్యాలను ప్రభుత్వ ఆలోచనల మేరకు అధికారులు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి తెలిపారు ప్రభుత్వ ఆలోచనలను ప్రజల వద్దకు తీసుకువెళ్లే బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు అధికారులు క్షేత్ర స్థాయిలో సిబ్బంది నిబద్ధతతో పనిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు అప్పుడే పురోగతి సాధించగలమని అధికారుల్లో స్ఫూర్తినింపారు ప్రజల ఇబ్బందులు తొలగించడానికి రోడ్లపై గుంతలు లేకుండా రహదారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు రహదారులపై గుంతల మరమ్మత్తులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని చెప్పారు మరమ్మతు పనులలో గుత్తేదారులు నాణ్యత పాటించకపోతే ఒప్పందాలను రద్దు చేయటం జరుగుతుందని తెలిపారు స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. గుంతలు పూడ్చే కార్యక్రమంలో జాప్యంపై పలువురు ప్రజా ప్రతినిధులు ఆర్ అండ్ బి అధికారులను ప్రశ్నించారు. దీంతో సి ఆర్ ఎఫ్, ఎండిఆర్ఎఫ్ పెండింగ్ పనులపై ఆయన ఆరా తీశారు. నిధులు ఇస్తున్నప్పటికీ ఎందుకు పనిచేయడం లేదని నిలదీశారు నేటికీ పనులు ప్రారంభించక పోతే రద్దు చేయాలని నిబంధనలు విస్మరించిన గుత్తేదారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేసిన నాడే రాష్ట్రం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లగలమని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు అమృతధార పథకం కింద ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించే ప్రక్రియ త్వరలో చేపడతామని జిల్లా ఇంచార్జి మంత్రి తెలిపారు లే అవుట్ లలో తాగునీరు విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు గతంలో జల జీవన్ మిషన్ పనులు వేగంగా చేపట్టకపోవడంతో నిధులు మురిగిపోయాయన్నారు ఆ నిధులను అమృతధార పథకం కింద తెప్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందన్నారు కేంద్రానికి ప్రతిపాదనలు పంపామన్నారు గృహాల నిర్మాణం వేగంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు పి ఎం ఏ వై కింద మంజూరు చేసిన గృహాలు డిసెంబర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి తెలిపారు కేంద్రం ఇచ్చిన గడువులోగా నిర్మాణాలు చేయలేకపోతే నిధులు మురిగిపోతాయన్నారు ఉపాధి హామీ పథకం అనుసంధానంతో గృహాల నిర్మాణం వేగంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు వందరోజుల పని దినాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు రూ.110 కోట్లతో బాపట్లలో ఉపాధి పనులు జరుగుతుండగా రూ.31 కోట్ల పనులు మిగలడంపై అసహనం వ్యక్తం చేశారు గడువులోగా లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు కూలి దినాలు పెరగడం ద్వారా నిరుపేదలకు జీవనోపాధి దొరుకుతుందన్నారు టిపి ఎఫ్ఏ ఉద్యోగాల భర్తీకి తక్షణమే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు ఇప్పటికే ఆయా లేఅవుట్ లలో నిర్మాణం పూర్తిచేసిన గృహాలను ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రారంభించాలని మంత్రి చెప్పారు లేవట్లలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు ఉచిత ఇసుక విధానాన్ని బాపట్ల జిల్లాలో సమర్థంగా నిర్వహించడంపై అధికారులను మంత్రి అభినందించారు ఇసుక తవ్వకాలు విక్రయాల వద్ద ఎలాంటి సమస్యలు రానివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు సూర్యలంక చీరాల బీచ్ అభివృద్ధిపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని జిల్లా ఇంచార్జి మంత్రి పార్థసారథి చెప్పారు సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97 కోట్లతో డిపిఆర్ సిద్ధం చేశారని చెప్పారు బాపట్ల జిల్లాలో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మరో ఏడు వేల మెట్రిక్ టన్నుల సేకరణకు ప్రభుత్వం తాజాగా అనుమతించిందని జిల్లా ఇంచార్జి మంత్రి తెలిపారు 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నామని చెప్పారు మరో 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానుందని చెప్పారు

**మంత్రి గొట్టిపాటి రవికుమార్**

విద్యుత్ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు సూర్య ఘర్ పథకం కింద 334 యూనిట్లు ఏర్పాటు చేశామని మరింత విస్తరింప చేయడానికి బ్యాంకులు సహకరించాలన్నారు. అద్దంకి నియోజక వర్గాన్ని



పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుంటూమన్నారు. దెబ్బతిన్న పాత స్తంభాలను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. పొలాలలో ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు అరికట్టడానికి, రాగి కొనుగోలు చేసే వ్యక్తులను పట్టుకోవాలన్నారు. సాగు కాల్వల పెండింగ్ బిల్లులపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కొరిశపాడు ఎత్తిపోతల పథకం భూసేకరణ పూర్తి చేయాలని, సమీక్షలో చర్చించిన అంశాలపై అధికారులు పనిచేస్తేనే ఫలితం ఉంటుందన్నారు. ఆలస్యంగా వచ్చే ఖరీఫ్ సీజన్ పంటల దిగుబడి, ముందుగా వచ్చే రబీ దిగబడి అంశాలను డిఆర్సీలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ లో మత్స్య సంపద వృద్ధికి నాలుగు లక్షల చేప పిల్లలు వేయాలన్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలు ఒకేసారి చేపలు పిల్లలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బల్లికురవ మండలంలోని కొనిదన, తదితర నాలుగు గ్రామపంచాయతీలలో ఏడు నెలలుగా పనులు చేయకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. సర్పంచులను సంప్రదించి పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద నిర్మించే తొమ్మిది అడుగుల సిసి రోడ్లతో ఇబ్బందిగా ఉందని, 15 అడుగులకు పెంచి నిర్మించాలన్నారు. బాపట్ల మండలం చింతగుంపల గ్రామంలో 80 స్తంభాలు నూతనంగా వేయాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని చెప్పారు

**మంత్రి అనగాని సత్యప్రసాద్**

సాగునీటి కాల్వల మరమ్మతు పనులు అత్యవసరంగా చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు వెల్లటూరు కాల్వ పనులలో జాప్యం చేయరాదన్నారు రేపల్లె నియోజకవర్గంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు చేయాలన్నారు ఇటీవల జరిగిన తనిఖీలలో దస్త్రాలు చూపకుండా పలుమార్లు ఇబ్బందులు పెడుతున్న వ్యక్తులను సస్పెండ్ చేయాలని ఆదేశించారు వ్యవసాయ శాఖలో డ్రోన్ల వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు ఆక్వా హబ్ ఏర్పాటుకు అధికారులు శరవేగంగా పనులు చేపట్టాలన్నారు రేపల్లె రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమం నాణ్యతలోపించిందన్నారు టైల్స్ ముక్కలు వేసి గుంతల పూడ్చడం ద్వారా ప్రమాదం జరిగి నలుగురికి తీవ్ర గాయాలయ్యాయని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు నాణ్యత లేకుండా పనిచేస్తే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారన్నారు. బాధ్యతగా పనిచేయండి విధుల పట్ల శ్రద్ధ చూపాలని హెచ్చరించారు

**బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్**

బాపట్ల కు వైద్య కళాశాల నిర్మాణానికి మూడో విడతలో నిధులు విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు ఎస్సీ ఎస్టీలకు రుణ సదుపాయం కల్పించాలని అధికారులకు సూచించారు సూర్యఘర్ పథకానికి బ్యాంకుల సహకరించాలని తెలిపారు

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**

ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటి నీరు సరఫరా చేయడానికి రూ.3,500 కోట్లతో డిపిఆర్ పంపామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు అమృత ధార పథకం కింద 2.16 లక్షల గృహాలకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు ప్రకాశం బ్యారేజీ నుంచి వేమూరు, బాపట్ల రేపల్లె పర్చూరు నియోజకవర్గాలలోని 18 మండలాలకు నీరు అందించేలా రూ.1,820 కోట్లతో నివేదించామన్నారు. నాగార్జునసాగర్ నుంచి ఐదు మండలాలకు నీరు ఇచ్చేలా రూ.450 కోట్లు, గుండ్లకమ్మ రిజర్వాయర్ నుంచి రెండు మండలాలకు నీరు ఇవ్వడానికి రూ.200 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలో నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. బాపట్ల ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా ప్రతిపాదనలు పంపగా మంజూరు ప్రక్రియలో జరుగుతుందని తెలిపారు ఎన్ ఆర్ సి కేంద్రం మంజూరు అయిందని, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కానుందన్నారు డి ఆర్ సి లో సమీక్షించిన అంశాలన్నీ పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని

**బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు**

సాగు కాలువల ఆక్రమణ అరికట్టాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మంత్రిని కోరారు డి బి సి రోడ్డుపై పాత బ్రిడ్జిని తొలగించి ఛానల్ వెడల్పు చేయాలన్నారు కాల్వలపై లస్కర్లను ఏర్పాటు చేయాలన్నారు ఎత్తిపోతల పథకాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు రహదారుల మరమ్మత్తులు త్వరగా పూర్తిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. గుంతలు పూడ్చే కార్యక్రమంలో నాణ్యత లోపించడంతో ప్రజల అవస్థలు పడుతున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు సూర్యలంక బీచ్ నిర్వహణ పంచాయతీకి అప్పగించాలి లేదా పర్యాటక శాఖ బాధ్యత తీసుకోవాలని మంత్రిని కోరారు అడవి గ్రామంలో అటవీ శాఖ భూమి సేకరించి బోట్ షికార్ అవకాశం కల్పించాలన్నారు. బీచ్ లో సౌకర్యాలు ఏర్పాటు చేసి, అభివృద్ధికి మరింత చొరవ చూపాలన్నారు

**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

పర్చూరు నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు నిర్వహణ అధ్వానంగా ఉందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు చెప్పారు 40 వేల ఎకరాలు ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి రైతులు సాగు చేసుకుంటున్నారని ప్రస్తుతం నష్టాలు చవిచూస్తున్నారని వివరించారు రైతులను ఆదుకోవాలని అన్నారు కొత్త లేఅవుట్లలో తాగునీటి సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరారు సి ఆర్ ఎఫ్ నిధులతో రోడ్లు నిర్మించలేదని మంత్రి దృష్టికి తెచ్చారు రహదారులు సరిగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు మరమ్మత్తులు పనులు సరిగా జరగడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు

**చీరాల ఎమ్మెల్యే ఎం కొండయ్య**

చీరాల నియోజకవర్గం ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి ఉందని మరమ్మతు పనులు వేగంగా చేపట్టాలని చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య మంత్రి దృష్టికి తెచ్చారు అభివృద్ధి పనులకు ప్రతిపాదన పంపి నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీ ముద్రగడ ను కలిసిన వైసిపి జిల్లా నేత యనమల కృష్ణుడు

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** మాజీ ఎంపీ ముద్రగడ పద్మనాభం ను వైసిపి జిల్లా నేత యనమల కృష్ణుడు మంగళవారం కిర్లంపూడి లో మర్యాదపూర్వకంగా కలిశారు. ముద్రగడ పద్మనాభం, యనమల కృష్ణుడు మధ్య జరుగుతున్న రాజకీయ పరిణామాలపై కొంతసేపు చర్చ సాగింది. యనమల కృష్ణుడు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో నాకు చాలా సంవత్సరాలనుండి ప్రత్తిపాడు నియోజవర్గ ప్రజలతో ఉన్న పరిచయంతో నియోజకవర్గంలో వైసిపి పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. కోఆర్డినేటర్ గా నియమితులైన ముద్రగడ గిరిబాబును నియోజకవర్గంలో ప్రజలందరూ దీవించాలని విద్యావంతుడిగా రాజకీయ కుటుంబ నేపథ్యంలో ఉన్న గిరిబాబు రాజకీయాల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని నియోజకవర్గంలో గిరిబాబుకు నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని కృష్ణుడు పేర్కొన్నారు. ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ యనమల కృష్ణుడు మా కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటారని భవిష్యత్తులో కూడా యనమల కృష్ణుడు పార్టీకి సేవలు అందించేలా కృష్ణుడును కలుపుకొని వెళ్తానని గిరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గౌతు స్వామి,



పాఠం శెట్టి సూర్యచంద్ర, శిడగం వెంకటేశ్వరరావు, జల్లిగంపల ప్రభాకర్ రావు ,గుడాల వెంకటరత్నం, గొల్లపల్లి కాశి, నరాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నిత్య అన్నదానం కొనసాగిస్తాం

దాతల ప్రోత్సాహం మరువలేనిది

స్వేచ్ఛంద సేవకులు డా.గుడ్ల బాబు



ఆమదాలవలస పట్టణంలో కరోన సమయంలో పేదల కు అన్నం దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించి రోజుకు ఏభై మంది చెప్పున 140 రోజులు అన్నప్రసాదం అందించామని స్వచ్ఛంద సేవకులు డా.గుడ్ల బాబు తెలిపారు. మంగళవారం నిత్య అన్నదానం లో భాగంగా తన పుట్టినరోజు ను పుర స్కరించుకుని సుమారు 600 రూపాయలు విలువ చేసే కిరాణా సామాగ్రిని అన్నదానం తో పాటు అందించి అలాగే కరోన రెండో విడత సమయంలో 130 రోజులు పాటు ఏభై మందికి నిత్య అన్నదానంతో పాటు రాత్రి అల్పహారాన్ని కూడా అందించామని తెలిపారు. అనంతరం పట్టణంలో ని కొంతమంది దాతల ప్రోత్సాహం తో 116 రోజులు కొనసాగించా మని వివరించారు. గత ఏడాది సంక్రాంతి సమయంలో గ్రామాలకు విచ్చేసిన కొంతమంది దాతలు ఈ నిత్య అన్నదానాన్ని కొనసాగించాలని వారి పిల్లలు బంధు వులు పుట్టినరోజు రోజులు పెళ్లి రోజులు వర్ధంతి లు సందర్భాలను పురస్కరించుకొని పట్టణంలో ని కొంతమంది నిరుపేదలను ఎంపిక చేసి వారికి ఏడాది పాటు శ్రీ శ్రీ శ్రీ మాతా అన్నపూర్ణశ్వరిదేవి నిత్య అన్న దానం పేరిట గుడ్ల బాబు, దుంపల శ్యామలరావు, గొండు రవి, బగాది భాస్కరరావు, వూణ్ణ రమేష్ లతో ఐదుగురు సభ్యులు కమీటీ నిర్ణయించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ బుధవారం తో ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మరికొంత మంది దాతలు నిత్య అన్నదానాన్ని కొనసాగించాలని దాతలు ప్రోత్సా హాన్ని అందించారు. దీంతో మరికొంత కాలం అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించేందుకు కమిటీ నిర్ణయించి నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో దుంపల శ్యామల రావు బాబులాల్ బి.బాల బి షణ్ముఖరావు తదితరులు

## శాంతి భద్రతల పరిరక్షణకు నిఘా కీలకం






**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** జిల్లా పోలీస్ శాఖలో నిఘా విభాగం విధులు కీలకమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు జనవరి 28 న మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా నిఘా విభాగ పోలీసులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు నిఘా విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ముందస్తుగా నిగూఢ రహస్య సమాచారం సేకరించవలసిన విధానం వ్యవహరించవలసిన తీరు తదితర విషయాల గురించి సమీక్షించి తగిన సూచనలు మెళకువలు తెలియజేశారు పోలీస్ శాఖ సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయడానికి ముందస్తు సమాచారం వేగవంతంగా సేకరించడం కీలకమని ఎస్పీ తెలిపారు ముందస్తు సమాచారం సేకరించడం వలన ఆదిలోనే నేరాలను అరికట్టి శాంతి భద్రతలను పరిరక్షించవచ్చునన్నారు నిత్యం ప్రజలతో మమేకమై గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు చెడునడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు అట్టివారు ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉందని గ్రహిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు గంజాయి వంటి మాదకద్రవ్యాల అమ్మకం వినియోగం వంటి వాటి మీద ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు జిల్లాలో ఎక్కడైనా పేకాట కోడిపందాలు వంటి ఇతర అసాంఘిక కార్యకలాపాలు గురించిన ముందస్తు సమాచారం ఉన్నతాధికారులకు అందించాలని చెప్పారు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు ఖచ్చితత్వంతో కూడిన సమాచారం వేగవంతంగా సేకరించి అందించాలని తెలిపారు ఎవరైనా విధులలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన నిగూఢ రహస్య సమాచారం సేకరించడంలో అలసత్వం వహించిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు ఈ సమావేశంలో ఏస్.బి సిఐ నారాయణ జిల్లా నిఘా విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పలువురిని పరామర్శించిన ముదునూరి మురళి రాజు

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ప్రత్తిపాడు** నియోజకవర్గంలో పేదవారు పడుతున్న కష్టాలను తీర్చడానికే ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించామని నియోజకవర్గంగా వ్యాప్తంగా ట్రస్ట్ సేవలు పేద ప్రజలకు అందించడానికి ట్రస్ట్ ఏర్పాటు చేశామన్నారు. కాకినాడ సూర్య గ్లోబల్ ఆస్పత్రిలో ఇటీవల అనారోగ్యానికి



గురై చికిత్స పొందుతున్న ధర్మవరం గ్రామానికి చెందిన గళ్ళ నూకరాజునీ, అలాగే గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెప్పుల సూరిబాబు హాస్పటల్లో మృతి చందడంతో వారి కుటుంబ సభ్యులను ఎంఎంఆర్ ట్రస్ట్ చారిటబుల్ చైర్మన్, ప్రత్తిపాడు వైసీపీ నియోజవర్గ నాయకులు ముదునూరి మురళి రాజు పరామర్శించారు. మరియు పిఠాపురం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అన్నవరం గ్రామానికి చెందిన వాలంటీర్ జయ గంగరాజు అత్త మరియమ్మను పరామర్శించి 5000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి అప్పారావు, బొబ్బిలి వెంకన్న, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, తూపాల వీరబాబు తదితరులు పరామర్శించారు

# పెన్షన్ల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి

- : 1వ తేదీన ఉదయం 6 గంటలకి ఖచ్చితంగా పెన్షన్ల పంపిణీ మొదలు కావాలి.. మధ్యాహ్నంలోపు పూర్తి చేయాలి

- : నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలి

- : వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





**అనంతపురం, జనవరి 28 :** ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఫిబ్రవరి 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి సంబంధించిన సన్నద్ధతపై డిఆర్డీఏ, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, ఎపిఎంలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1వ తేదీన ఉదయం 6 గంటలకి ఖచ్చితంగా పెన్షన్ల పంపిణీ మొదలు కావాలని, ఎవరు ముందుగా వెళ్ళరాదని, మధ్యాహ్నంలోపు పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఇంటి దగ్గరికి వెళ్లి పెన్షన్లను అందించాలని, ఎక్కడ నుంచి జియో ట్యాగ్ చేశారో అక్కడికి వెళ్లే పింఛన్లను అందించాలన్నారు. ఒకటో తేదీన నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఉదయం 6 గంటల నుంచి ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం ముందుగానే బ్యాంకుల నుంచి సకాలంలో డబ్బులు డ్రా చేసుకుని సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలో వారి శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను, కార్యకలాపాలను తనిఖీ చేయాలన్నారు. ఒకటో తేదీన హౌసింగ్ పరిధిలో హౌసింగ్ కాలనీలలో పూర్తయిన ఇళ్లకు సంబంధించిన తాళాలు అప్పగించే కార్యక్రమం చేయాలని, ఇందులో ప్రత్యేక అధికారులు పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఎల్డిఎం నర్సింగరావు, డివిఈవో వెంకటరమణ నాయక్, హౌసింగ్ పీడీ శైలజ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి

# ఆలయంలో వైభవంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం





**తిరుపతి జనవరి 28:** తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 4న రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మంగళవారం వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి ఉదయం 6 నుండి 9 గంటల మధ్య కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంను ఏడాదికి నాలుగు సార్లు నిర్వహిస్తారు. రథసప్తమి, పవిత్రోత్సవాలు, వసంతోత్సవాలు, బ్రహ్మోత్సవాలకు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని చేపడుతారు.

**8 పరదాలు అమ్మవారికి బహూకరణ:**

హైదరాబాద్ కు చెందిన శ్రీ వెంకట రామ ప్రసాద్ శర్మ దంపతులు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం 8 పరదాలను బహూకరించారు. ఈ పరదాలను డిప్యూటీ ఈవో గోవిందరాజన్, అర్చకులు శ్రీ బాబు స్వామికి దాత అందజేశారు. అమ్మవారి గర్భాలయంలో పరదాలను అలంకరించనున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేశ్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 4న రథసప్తమి**

తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 4న మంగళవారం రథసప్తమి సందర్భంగా ఉదయం 7 గంటలకు సూర్యప్రభ వాహనంతో వాహనసేవలు ప్రారంభమవుతాయి. అప్పటి నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అమ్మవారు హంస, అశ్వ, గరుడ, చిన్నశేష వాహనాలపై ఊరేగనున్నారు. సాయంత్రం 3.30 నుండి 4.30 గంటల వరకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 6 - 7 గం.ల మధ్య చంద్రప్రభ వాహనం, రాత్రి 8.30 - 9.30 గంటల వరకు గజ వాహనాలను అధిష్టించి అమ్మవారు దర్శనమిస్తారు.

రథసప్తమి కారణంగా ఫిబ్రవరి 4న ఆలయంలో శ్రీ అమ్మవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిత కల్యాణోత్సవం, కుంకుమార్చన, ఊంజల్ సేవ, వేదాశీర్వచనం సేవలతోపాటు బ్రేక్ దర్శనాన్ని రద్దు చేయడమైనది.

శ్రీ సూర్యనారాయణస్వామి వారి ఆలయంలో

తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో ఉదయం 6 నుండి 7 గంటల వరకు స్వామివారు అశ్వవాహనాన్ని అధిష్టించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు.

# లోకేష్ పాదయాత్రతో వైసీపీ గుండెల్లో రైళ్లు

అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపి.. ప్రజా ప్రభుత్వానికి మార్గం వేసింది

యువగళం పాదయాత్రకు రెండేళ్లైన సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత

తాడేపల్లిలో కూర్చుంటే పరిశ్రమలు రావు.. దావోస్ లాంటి పర్యటనలు అవసరం



**అనంతపురం జనవరి 28:** సరిగ్గా రెండేళ్ల క్రితం నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వైసీపీ గుండెల్లో రైళు పరిగెత్తించిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆయన పాదయాత్ర చేపట్టిన రోజే వైసీపీ ఓటమి ఖాయమైందన్నారు. యువగళంకి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఆమె అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అరాచకాలతో.. అంతటా భయం, ఆందోళన కమ్ముకున్న సమయంలో యువగళం పాదయాత్ర అందరిలో ధైర్యం నింపిందన్నారు. 2023 జనవరి27న ప్రారంభమైన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పుకు నాంది పలికిందన్నారు. 226 రోజుల్లో 3,132 కిలోమీటర్లు, 2,097 గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిశారన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా, అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు సృష్టించినా.. జనమే బలమై, తన పాదయాత్రను జైత్రయాత్రగా సాగించారు. రాళ్లు విసిరినా, దాడులు చేసినా, కేసులు పెట్టినా, బెదరకుండా పాదయాత్రను ముందుకు నడిపి, కూటమి విజయంలో కీలక పాత్ర పోషించారన్నారు. మొత్తం 97 నియోజకవర్గాల్లో పాదయాత్ర కొనసాగగా, 90చోట్ల టీడీపీ విజయం సాధించిందని గుర్తు చేశారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గంలో సుమారు 9రోజుల పాటు పాదయాత్ర సాగిందన్నారు. అప్పుడు ఈ రెండు ప్రాంతాల్లో జరుగుతున్న అరాచకాల్ని, ప్రకాష్ రెడ్డి సోదరుల అక్రమాలపై గళమెత్తారన్నారు. జాకీ పరిశ్రమ వెనక్కు వెళ్లిపోవడం, మట్టి మాఫియా గురించి ఆయన చేసిన ప్రసంగాలు ప్రజల్ని ఎంతో ఆలోచింపజేశాయన్నారు. అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టి, రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చేందుకు అన్ని విధాలా లోకేష్ కృషి చేస్తున్నారని కొనియాడారు.

**తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుంటే పరిశ్రమలు ఎలా వస్తాయి**

గత ఐదేళ్లలో జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని నిద్రపోయారని.. ఒక ముఖ్యమంత్రే అలా ఉంటే పరిశ్రమలు ఎలా వస్తాయని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రశ్నించారు. జగన్ తాడేపల్లిలో నిద్రపోతుంటే.. ఆయన ఎమ్మెల్యేలు వచ్చిన పరిశ్రమలను కమీషన్ల కోసం బెదిరించి.. రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారన్నారు. జగన్ రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్లిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం సీఎం చంద్రబాబు రేయింబవళ్ళు కష్టపడుతున్నారన్నారు. దావోస్, దక్షణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అన్ని రంగాలకు కలిపి రూ.11.77 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతమైందని.. దేశంలో అందరూ దీనిని కొనియాడుతున్నారన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఏపీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని.. పరిశ్రమల స్థాపనకు ఎంతో అనుకూలంగా ఉందని వ్యాపార దిగ్గజాలు నమ్మడంతోనే పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమమైందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఐటీ మంత్రి నారాలోకేష్ శ్రమిస్తున్నారన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్, టాటా సంస్థల చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్ ను మెచ్చుకోవడం రాష్ట్రంలో పెట్టుబడి పెడతామని హామీ ఇవ్వడం... చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందన్నారు. ఒక్క జూమ్ కాల్‌తోనే ఆర్సెలార్ మిట్టల్ అండ్ నిప్పాన స్టీలు కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి రూ.1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్ కు దక్కిందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పడుతున్న తపన చూస్తుంటే.. రాష్ట్రానికి బంగారు భవిషత్ కళ్ల ముందే కనిపిస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు...

## నాణ్యత కల భోజనాన్ని విద్యార్థులకు అందించాలి.. ఆర్డీవో ఏ.మహేష్.




**ధర్మవరం జనవరి 28:** నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలి అని ధర్మవరం ఆర్డిఓ ఏ.మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని నడిమి గడ్డిపల్లి లో గల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు హాజరు పట్టికను పరిశీలించిన తర్వాత, విద్యార్థుల హాజరు బాగున్నదా? రోజు విద్యార్థుల చదువు బోధన ఎలా ఉంది? అని ఇంచార్జ్ హెచ్ఎం. కళావతి ద్వారా ఆరా తీశారు. తదుపరి కొంతసేపు విద్యార్థులతో చదువు విషయంలో ముచ్చటిస్తూ పలు ప్రశ్నలను వేశారు. చదువుపై మరింత శ్రద్ధను కనపరచాలని విద్యార్థులకు సూచించారు. తదుపరి ప్రభుత్వ పథకమైన భోజనం పథకంలో మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు విధిగా అందించాలని వారు హెడ్మాస్టర్ ను ఆదేశించారు. పాఠశాలలో పిల్లలను తమ పిల్లలగా చూసుకుంటూ చక్కటి ప్రేమతో పాటు చక్కటి విద్యను కూడా అందించాలని తెలిపారు.

## గోకులం షెడ్లు నాణ్యతగా ఉండాలి

-ఎంపీడీఓ బి.విజయలక్ష్మి



**రాప్తాడు, జనవరి 28:** జాతీయ ఉపాధి హామీ పథకం కింద గోకులం షెడ్లను నాణ్యతగా నిర్మించాలని ఎంపీడీఓ బి. విజయలక్ష్మి సూచించారు. భోగినేపల్లి, పాలచర్ల గ్రామాల్లో నిర్మిస్తున్న గొర్రెల షెడ్డు, గోకులం షెడ్లను అదేవిధంగా భోగినేపల్లి గ్రామ పంచాయితీలో చెత్తతో సంపద సృష్టి చేసే విధానాన్ని వివరించారు. అనంతరం భోగీనేపల్లి గ్రామ సచివాలయ సిబ్బందితో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రస్తుతం జరుగుతున్న సర్వేల గురించి తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో భోగినేపల్లి సర్పంచ్ బండి ఉజ్జినప్ప, నాగప్ప, నారాయణ, పాలచర్ల రాము, ఎర్రిస్వామి, ఏపీఓ సావిత్రి, కార్యక్రమంలో భాగంగా ఏపీఓ సావిత్రి, ఈసీ మురళీ, పంచాయితీ కార్యదర్శులు దివాకర్, కరుణాకర్, టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు కరే ప్రసాద్, కె.పవన్ పాల్గొన్నారు.

## ధర్మవరం పట్టు చీరల విశిష్టతలను, కేంద్ర చేనేత మరియు జవుళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కి వివరించిన డిజైనర్ జూజారు నాగరాజు

**ధర్మవరం జనవరి 28:** మంగళవారం అంబేద్కర్ సెంటర్, 5 జన్ పత్. న్యూ ఢిల్లీ నందు



జరిగిన "హ్యాండ్లూమ్ ఎంక్లవే " కార్యక్రమం నకు, కేంద్ర ప్రభుత్వం ఆహ్వానం మేరకు ధర్మవరం పట్టణానికి చెందిన డిజైనర్ జుజారు నాగరాజు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం నందు ముఖ్య అతిధిగా పాల్గొన్న కేంద్ర చేనేత మరియు జవులి శాఖ మంత్రి వర్యులు శ్రీ గిరిరాజ్ సింగ్ కు ధర్మవరం పట్టు చీరల తయారీకి ఇప్పుడు వినియోగిస్తున్న సాంకేతిక పరికరాలు అయిన జాక్వార్డ్ లిఫ్టింగ్ మెషిన్, కంప్యూటరీ ఎలక్ట్రానిక్ జాక్వార్డ్ మొదలగు అదునాతన పరికరముల గురించి విశధికరించడం జరిగినది.ఇక్కడ ధర్మవరం పట్టు చీరలు గురించి ఆయన చక్కగా వివరించారు.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, కు చిరు సత్కారం

**అనంతపురం, జనవరి 28 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో



మంగళవారం ఏపీజెఏసి అమరావతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కు చిరు సత్కారం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం -2025 సందర్భంగా 25-01-2025 వ తేదీన జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో అనంతపురము జిల్లాలో 2024 సాధారణ ఎన్నికలలో ఉత్తమ ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఇందుకుగాను రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ మరియు ఏపీజెఏసి అమరావతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి చిరుసత్కారం చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోలీస్ డిపార్ట్మెంట్ వారి 2025 సం., డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీజెఏసి అమరావతి చైర్మన్ ఆర్.ఎన్.దివాకర్ రావు, మహిళా విభాగం ఏపీజెఏసి అమరావతి చైర్ పర్సన్ బి. సురేఖ రావు, అసోసియేట్ చైర్మన్ బి.మల్ల రాయుడు, ట్రెజరర్ సంతోష్ గౌడ్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ టి. పెద్దయ్య, ఆర్గనైజషన్ సెక్రెటరీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ తోట చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు పరిజ్ఞానం పెంచుకోవాలి

**ఫైరింగ్ లో పాల్గొని ఆయుధాల నైపుణ్యాలను పర్యవేక్షించిన ..జిల్లా ఎస్పీ శ్రీమతి వి. రత్న**

**పుట్టపర్తి జనవరి 28:** శ్రీ సత్య సాయి జిల్లాలోని పోలీస్ అధికారులు ,ఏ ఆర్ సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న సూచించారు. జిల్లా ఎస్పీఆదేశాల మేరకు 17 నుండి ప్రారంభమైన ఈ మొబలైజేషన్ కార్యక్రమం ఫిబ్రవరి 3 వరకు కొనసాగుతుంది. జిల్లా ఆర్మూడ్ ఆధ్వర్యంలో బుక్కపట్నం మండలం లోని చంద్రాయునిపల్లి సమీపంలోని గుట్ట ప్రాంతంలోని పోలీస్ ఫైరింగ్ మైదానంలో జరుగుతున్న

ఏ.ఆర్ పోలీసుల ఫైరింగ్ ప్రాక్టీస్ ను జిల్లా ఎస్పీ రత్నపర్యవేక్షించారు. అనంతరం జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ మొబలైజేషన్ లో భాగంగా వార్షిక ఫైరింగ్ లో పాల్గొన్న సిబ్బందికి వృత్తి నైపుణ్యం అంశాలపై





తెలియజేయడమే కాక ఎస్ ఎల్ ఆర్ ,ఏ కె 47, పిస్టల్ ను ఎలా ఉపయోగించాలో అన్న వాటిపై మెళకువలు వివరించారు. అదేవిధంగా అనుకొని సంఘటనలు జరిగినప్పుడు అల్లరి మూకలను చెదరగొట్టే సమయంలో ఉపయోగించే గ్యాస్ గన్ స్టెన్ గన్స్ ను ఎలా వినియోగించాలో అన్న వాటిపై ఎస్పీ రత్న అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, %= ×% లు మహేష్ ,వలి , ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఎస్ఐలు ప్రదీప్ సింగ్, వీరన్న, ప్రసాద్ , సిబ్బంది పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ ఛార్జిల పెంపును విరమించు కోవాలి

**సంపదను సృష్టిస్తా అన్న ముఖ్యమంత్రి గారు ప్రజల ఆస్తులకు కన్నం వేస్తారా?**

**మీరు ఇచ్చిన హామీ లను అమలు చేయండి. చేత గాక పోతే దిగిపోండి.**

**డా.పోతుల నాగరాజు, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, వ్యవస్థాపకులు డిమాండ్.**

**అనంతపురం జనవరి 28:** అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ హామీ లను అమలు చేసి, ప్రజలకు మెరుగైన పాలన, పారదర్శకతో కూడిన, బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంటుంది అనుకోని ప్రజలు మిమ్మల్ని అధిక మెజారిటీ ఇచ్చి అధికారం లోకి రావడానికి మీ మీద ప్రజలు పెట్టుకొన్న నమ్మకం. అలాంటి నమ్మకాన్ని ఎలా ఒమ్ము చేస్తారు? మీకు ఉన్న అనుభవం తోనూ, కేంద్ర ప్రభుత్వం కు మీ కీలకమైన మద్దతుతో పెద్ద ఎత్తున కేంద్ర నిధులతో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమము చేపడుతారు అనుకొంటే? మీరు అందుకు విరుద్ధంగా పరిపాలన చేస్తున్నారు. మీ మాటలకు మీ చేతలకి ఎక్కడ పొంతన లేదు. అని పోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పి నట్లు కనిపిస్తుంది. అందుకు కారణం మీ నిర్ణయాలు మీ MLA లు, మీ MP లు, మీ మంత్రులు, మీ MLC లు చేస్తున్న అరాచకాలు, అక్రమాలు ఒక వైపు, ప్రజల నడ్డి విరిచే నిర్ణయాలు మరొక వైపు.ఇప్పటికే విద్యుత్ చార్జీల పైన, స్మార్ట్ మీటర్లు పైన, ఆర్టీసీ చార్జీల పైన, మైనింగ్ పాలసీ పైన, మద్యం మాఫియా పైన, ఇసుక మాఫియా పైన, ఎర్ర చందనం తరలింపు పైన మీ ప్రజా ప్రతి నిధులు చేస్తున్న నిర్వాహకము పై పెద్ద ఎత్తున ప్రజల లో వ్యతిరేక చర్చ నడుస్తుంది. అని పోతుల నాగరాజు అన్నారు. ఇలాంటి తరుణంలో భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెంచి ప్రజలకు ఆర్థిక భారం వేయడం ఎంత వరకు సమంజసం. ఇప్పటికే రాష్ట్రం లో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా ఆగి పోయింది. మీరు అధికారం లోకి వస్తే పరిశ్రమలు వస్తాయి, భూముల ధరలు పెరుగు తాయి, ప్రతి ప్రాంతము అభివృద్ధి జరుగుతుంది అని ఎన్నో ఆశలు పెట్టుకొన్న ప్రజల కు నిరాశ ఎదురు అయ్యింది. పరిశ్రమలు రాకపోగా, అభివృద్ధి జరగక పోగ ధరలు మాత్రమే పెరిగితే ప్రజలు ఇబ్బందులు ఎవరికి చెప్పుకోవాలి, ఒక వైపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల భూములలో మాత్రమే రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి, రాజధాని పరిసర ప్రాంతంలో మీకు సంబందించిన వారి భూములను అమ్ముకోవడం కోసం



అక్కడ వ్యాపారం పెంచుకోవడం కోసం మీ అనుచరులు, బినామీల ప్రయోజనం కోసం ఒక ముఖ్యమంత్రి గా ఇలాంటి నిర్ణయం తీసుకొవడం ఎంత వరకు సమంజసం అని ప్రజలు వాపోతున్నారు. అందుకే మీరు రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు ను వెంటనే ఉప సంహారించు కోవాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు డిమాండ్ చేశారు

## అమ్మవారి ఆలయం లో చోరీ..

**రాయదుర్గం జనవరి 28:** బళ్ళారి రోడ్డు శాంతినగర్ లో బన్నీ మహంకాళి ఆలయం సమీపాన ఉన్న అమ్మవారి ఆలయంలో నగలు చోరీ జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఆలయ పురోహితురాలు ఎర్రమ్మ తెలిపిన వివరాల మేరకు గత



శుక్రవారం రోజు ఆలయంలో పూజ చేసి గుడి వాకిలి వేసామన్నారు. నేడు మంగళవారం కావడంతో తలుపు తీసి చూడగా అమ్మవారి మాంగల్య సరం, ముక్కుపుడక. బంగారపు గుండ్లు అపహరించుకు వెళ్లినట్లు తెలిసిందన్నారు .ఆలయాల్లో దొంగతనాలపై పోలీసులు దృష్టిసాదించాలని భక్తులు కోరారు. దాదాపు 70 వేలకు పైగా విలువచేసే అమ్మవారి నగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. వరుసగా ఆలయాల్లో దొంగతనాలు జరుగుతుండడం పై స్థానిక భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఆలయాల్లో జరుగుతున్న దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలని వారు కోరుతున్నారు.

## 2 నెలల్లో యూనిట్లు వంద శాతం గ్రౌండింగ్ చేయండి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**అమరావతి జనవరి 28:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా బీసీ సంక్షేమ శాఖలో అమలు చేస్తున్న పథకాలను సకాలంలో అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే 2 నెలల కాలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా అందజేసే యూనిట్లు



వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇటీవల రిటైరయిన బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ స్థానంలో సత్యనారాయణను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో సోమవారం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు పథకాల అమలు తీరు తెన్నులపై చర్చించారు. రాబోయే రెండు నెలల కాలం ఎంతో విలువైనదని, లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా వివిధ స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా రుణాలు త్వరితగతిన మంజూరు చేయించి, యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోనూ వ్యాపారవేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్య సాధనలో భాగంగా కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని, స్వయం ఉపాధి కింద యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సత్యనారాయణకు మంత్రి సవిత సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయండి

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**గత వారం రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పోలీసుల వాహనాల తనిఖీలు... ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు...**



**అనంతపురం జనవరి 28:** అనంతపురం జిల్లాలో ఎక్కడ రోడ్డు ప్రమాదాలు జరగడానికి వీల్లేదని రోడ్డు ప్రమాదాలు నియంత్రణకు పోలీస్ అధికారులు ప్రజల్ని చైతన్యవంతులు చేస్తూ కృషి చేయాలని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 3,572 కేసులు నమోదు చేశారు. రూ. 7,24,905/- లు ఫైన్స్ వేశారు అని ఎస్పీ జగదీష్ వివరించారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై చేపట్టి 319 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 63 కేసులు నమోదు చేశారు అని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారులి మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, భద్రత, రోడ్డు సేఫ్టీ, తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆటోల ఓవర్లోడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అప్రమత్తం చేశారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు నిర్వహించారులి జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ....బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టిన పోలీసులు

## సచివాలయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోలు ఎక్కడ



**నేను మీ వద్దకు వస్తేనే సమస్యలు చెబుతారా.. ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్**

**అంగన్వాడీల్లో పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా**



**అనంతపురం జనవరి 28:** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సచివాలయం, అంగన్ వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇవాళ ఉదయం ఆదర్శనగర్ లోని 46వ సచివాలయానికి వెళ్లగా అక్కడున్న సిబ్బంది అప్రమత్తమయ్యారు. సిబ్బంది ఎంతమంది ఉన్నారు ఎంతమంది ఇంకా విధులకు రాలేదన్న అంశాల గురించి తెలుసుకున్నారు. అలాగే కార్యాలయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలు లేకపోవడంపై ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చి ఏడెనిమిది నెలలవుతున్నా ఇంకా ఎందుకు ఫోటోలు పెట్టలేదన్నారు. సచివాలయ సిబ్బంది కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా నేను వచ్చినప్పుడు మీరు సమస్యలు చెప్పడం కాదని ముందే ఎందుకు ఇవి నా దృష్టికి తీసుకురాలేదని ఆయన ఫైర్ అయ్యారు. సచివాలయం పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. వాటిని శుభ్రం చేయించాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. ప్రజల సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని వారికి అనునిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి అక్కడ పిల్లల హాజరు శాతాన్ని పరిశీలించారు. కొంతమంది పిల్లలు హాజరు కాక పోవవడంపై ఆయన ఆరా తీశారు. పిల్లలు ఎందుకు హాజరు కావడం లేదన్నారు. పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందించే పౌష్టికాహారం, ఇతర వాటిని క్రమం తప్పకుండా అందించాలని ఇందులో ఎవరైనా చేతివాటం, అక్రమాలకు పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, వాల్మికి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టీడీపి నాయకుడు పతకమూరి రాంప్రసాద్, వన్నూరప్ప, మహబూబ్ భాష,

## మున్సిపల్ కౌన్సిల్ లో వైసిపి వర్గ పోరు...

**ఇద్దరు మున్సిపల్ వైస్ చైర్మన్ లతోపాటు 14 మంది కౌన్సిలర్ లు సమావేశానికి గైర్హాజరు**

**సొంత అజెండా అమలు చేస్తుందంటూ కౌన్సిలర్లు మండిపాటు**



**రాయదుర్గం జనవరి 28:** అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన మున్సిపల్ సాధారణ సమావేశం. మున్సిపల్ చైర్మన్ పొరాళ్ళ శిల్ప



అధ్యక్షతన పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలో 32 మంది కౌన్సిలర్లు ఉండగా సమావేశానికి ఇద్దరు వైస్ చైర్మన్ ల తో పాటు 16 మంది కౌన్సిలర్లు గైర్హాజరైయ్యారు. కోరం లేకపోయినా మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ పొరాళ్ళ శిల్ప. మున్సిపల్ చైర్మన్ పోరాళ్ళ శిల్పాకు కౌన్సిలర్లకు మధ్య ఆది నుంచి కొనసాగుతున్న కోల్డ్ వార్. మున్సిపల్ చైర్మన్ పై అసంతృప్తితో రగిలిపోతున్న కౌన్సిలర్లు.ఏకపక్ష నిర్ణయాల పై మండిపాటు. రాయదుర్గం పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కౌన్సిలర్లతో చర్చించకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడంపై ఆగ్రహం.కొన్ని వార్డులకే పరిమితమైన అభివృద్ధి కార్యక్రమాలు.సొంత అజెండా అమలు చేస్తుందని విమర్శల వర్షం.ఆ ఇంట్లో ముగ్గురు చైర్మన్ లేనని ధ్వజమెత్తారు. నాలుగేళ్లలో ఒక్కసారి కూడా షాడో సమావేశాన్ని నిర్వహించని అసమర్థురాలని విమర్శ. కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం. మున్సిపల్ చైర్మన్ పొరాళ్ళ శిల్పా పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్న కౌన్సిలర్లు.

## గంగిరెడ్డిపల్లి గ్రామంలో పరిటాల శ్రీ రామ్ కు ఘన స్వాగతం!

**ధర్మవరం జనవరి 28:** ధర్మవరం నియోజకవర్గం,ముదిగుబ్బ మండలం,గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వీరనారప్ప ఏర్పాటు చేసిన విందు భోజనం లో పాల్గొన్న పరిటాల శ్రీరామ్ పలువురితో ముచ్చ టించారు.ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పరిటాల శ్రీ రామ్ అందరినీ పేరు పేరునా పలకరించడం వారికి ఆనంద పరిచింది.తమ గ్రామానికి ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ రాగానే పలువురు గ్రామస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.



# పదవ తరగతి పరీక్షలకు విద్యార్ధులను సన్నద్ధం చేయాలి



**సిద్దిపేట :** జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మార్చి 21 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులకు సిద్ధం చేయడం కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల వారిగా పదవ తరగతి పరీక్షలలో పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధించడం కోసం ఆయా పాఠశాలలు అనుసరిస్తున్న విధానం గురించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల మాదిరిగానే జిల్లా పదవ తరగతి పరీక్షలో ఈ సంవత్సరం కూడా పై భాగంలో నిలిచేలా ప్రణాళిక బద్ధంగా పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేకంగా చదివించాలని అన్నారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణకు ఇంకా నెలన్నర సమయం మాత్రమే ఉన్నందున ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థుల వెనుకబడి ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించి 100% ఉత్తీర్ణత తీసుకురావాలని అన్నారు. జనవరి మొదటి వారం వరకే సిలబస్ పూర్తి అయినందున ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమయం కేటాయించి చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను ఒక ఉపాధ్యాయుడు దత్తత తీసుకొని చదివించాలని అన్నారు. అదనపు సమయాల్లో చదివిస్తున్నందున విద్యార్థులకు స్నాక్స్ కొరకు 25 లక్షల రూపాయలు అందిస్తానని వాటిని ఉపయోగించి విద్యార్థులకు స్నాక్స్ అందించాలని అన్నారు. అన్ని సబ్జెక్టులలో ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలని విద్యార్థుల వారీగా టెస్టుల వారీగా అసైన్మెంట్ షీట్ అన్ని పాఠశాలలో ఉండాలని అన్నారు. అలాగే పిల్లల అభ్యసన స్థాయి విషయాన్ని పేరెంట్స్ కు తెలియజేసి పిల్లలు బాగా చదివేల వారిని కూడా ఇన్వాల్వ్ చేయాలని అన్నారు. అనాధలు మరియు నిరుపేద విద్యార్థుల పై వారి వ్యక్తిగత సమస్యలు ప్రభావం చూపకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అవసరమైతే ఇతర శాఖల సహకారం కూడా అందిస్తామని తెలిపారు. ఈ నెలన్నర రోజులు విద్యార్థులు ఆబ్సెంట్ కాకుండా చూడాలన్నారు. విద్యార్థులు స్వేచ్ఛ చదివే అవకాశం ఇవ్వాలని, వారికి పెట్టే ఆహారం కూడా పూర్తిస్థాయిలో తినేలా చూడాలని అన్నారు. విద్యార్థి జీవితంలో కీలకమైన ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే భవిష్యత్తులో ఎప్పటికీ మిమ్మల్ని విద్యార్థులు గుర్తుంచుకుంటారని ఉపాధ్యాయుల కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాల ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలు , కేజీబీవీ లలో 10815 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారని వారందరూ పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ద్వారా పరీక్షకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో ప్రైవేట్ స్కూళ్లలో 3309 మంది విద్యార్థులు 10 వ తరగతి చదువుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్ష సెక్రటరీ షౌకత్ అలీ, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మయ్య, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ప్రమాదాలు

**హైదరాబాద్/విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాలు చోటు చేసుకున్నాయి. ఏపీలోని నంద్యాల జిల్లాలో ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరు మృతి చెందగా 9 మందికి గాయాలయ్యాయి. తెలంగాణలో వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాలు నలుగురు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నంద్యాల (పరిధి చాపిరేవులలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా.. 9 మందికి గాయాలయ్యాయి. చాపిరేవులకు చెందిన వెంకటమ్మ (70) ఇంటికి బేతంచర్ల మండలం పెండేకల్లు గ్రామానికి చెందిన సుబ్బమ్మ, రాముడు అనే బంధువులు సోమవారం రాత్రి వచ్చారు. వీరికి రాత్రి భోజనాలు వండిపెట్టి పొరపాటున గ్యాస్ ఆఫ్ చేయకుండా నిద్రపోయారు. ఈ క్రమంలో గ్యాస్ కొద్దికొద్దిగా లీకైంది. మంగళవారం తెల్లవారు జామున నిద్రలేచిన వెంకటమ్మ.. గ్యాస్ లీకైన విషయం గమనించకుండా వంటగదిలో లైట్ వేసింది. దీంతో సిలిండర్ పేలి మంటలు వ్యాపించా యి. పేలుడు ధాటికి మిద్దె పైకప్పు కొంతభాగం కూలిపోయింది. ఈ ప్రమాదంలో వెంకటమ్మతో పాటు దినేశ్ అనే పదేళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. బంధువులు సుబ్బమ్మ, రాయుడుతో పాటు మరికొంతమందికి గాయాలయ్యాయి. స్థానికులు బాధితులను ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై విచారణ చేస్తున్నారు.

**మితిమీరిన వేగంతో..**

అటు, తెలంగాణలోని వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ మండలం శివరాంపల్లి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆరాంఘర్ ఫ్లైఓవర్‌పై ఓ బైక్ డివైడర్‌ను ఢీకొట్టింది. శివరాంపల్లి సమీపంలోకి రాగానే బైక్ ఎలక్ట్రికల్ పోల్‌ను ఢీకొట్టి డివైడర్ వైపు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. యువకులు బహదూర్ పురా నుంచి ఆరాంఘర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మితిమీరిన వేగం, ట్రిపుల్ రైడింగే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. మణికొండలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పదేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. తండ్రి స్కూటీపై కూతురిని స్కూల్‌కు డ్రాప్ చేయడానికి వెళ్తుండగా.. యాక్టివాను లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ కింద పడి కూతురు అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రికి స్వల్ప గాయాలు కాగా.. స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**లారీ కింద పడి..**

అటు, ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రంలో ఓ యువకుడు బైక్‌పై వెళ్తుండగా లారీ ఢీకొని ప్రాణాలు కోల్పోయాడు. మహారాష్ట్రలోని వర్ణికి చెందిన యువకుడు బైక్‌పై తలమడుగు మండలం సుంకిడి నుంచి సొంత గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తోన్న లారీ ఢీకొని ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మళ్లీ లేడీ అఘోరి హల్ చల్





**మెదక్ :** లేడీ అఘోరీ అంటేనే పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియా వేదికగా ఈమెపై సాగిన ప్రచారాలు కూడా అన్నీ ఇన్నీ కావు. ముత్యాలమ్మ ఆలయంపై దాడి సమయంలో వెలుగులోకి వచ్చిన లేడీ అఘోరీ, సనాతనధర్మ పరిరక్షణ తన భాధ్యత అంటూ ప్రకటించారు ఆ సమయంలో. అలా తెలంగాణలో అడుగుపెట్టిన కొద్దిరోజులకే పలు ఛానల్స్ కి పదుల సంఖ్యలో ఇంటర్వ్యూలు ఇచ్చి కొన్ని సంచలన కామెంట్స్ చేశారు. అంతవరకు ఓకే ఈ లేడీ అఘోరీ వస్త్రధారణ పాటించకపోవడంతో, పలు చోట్ల వివాదాలు సైతం సాగాయి. కార్తీకమాసంలో వైజాగ్ పర్యటనకు వెళ్ళిన అఘోరీ మాతకు అక్కడి గురువులు వస్త్రధారణ పాటించాలని, సమాజంలో తిరిగే సమయంలో తప్పక పాటించాలని సూచిస్తూ అక్కడే వస్త్రధారణ పాటించేలా చొరవ చూపారు. ఇక అక్కడి నుండి శ్రీకాళహస్తికి వెళ్లిన సమయంలో అయితే, వస్త్రధారణ పాటించక పోవడంతో సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. అక్కడ ఆత్మార్పణకు యత్నించడం, సాయంత్రం ఎర్రటి వస్త్రాలు ధరించి స్వామి వారిని దర్శించడం శుభపరిణామం. ఆ తర్వాత దురదృష్టవశాత్తు కారుకు ప్రమాదం, ఆ తర్వాత యాగంటి దర్శనం కాలినడక సాగించడం కూడా తెలిసిందే. ఇక తెలంగాణలోకి ప్రవేశించిన అఘోరీ మాత శంషాబాద్ లో ఆలయానికి వెళ్ళిన సమయంలో పోలీసులకు, ఆమెకు వాగ్వివాదం సాగింది. అంతేకాదు ఇటీవల వేములవాడ ఆలయంలో దర్గాను సుత్తితో కొట్టి ధ్వంసం చేస్తానని ప్రకటించడం కూడా వివాదంగా మారింది. తాజాగా మరో వివాదంలో ఇరుక్కున్నారు లేడీ అఘోరీ. సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద మంగళవారం లేడీ అఘోరీ హల్చల్ చేసింది. ఏకంగా చేతిలో కత్తి పట్టుకొని, అక్కడే గల బిగ్ టీవీ రిపోర్టర్ సెల్ ఫోన్ తీసుకొని నేలకేసి గట్టిగా కొట్టింది. దీనితో స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు భయాందోళన చెందారు. అసలేం జరిగిందంటే..శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు లేడీ అఘోరీ మంగళవారం ఆలయం వద్దకు వచ్చింది. అయితే ఆలయ ప్రధాన ద్వారం నుండి స్వామివారి దర్శనానికి అనుమతి ఇవ్వాలని అఘోరీ పట్టుబట్టగా, దుస్తులు ధరించి రావాలని సిబ్బంది సూచించారు. తనకే ఎదురు చెబుతారా అంటూ లేడీ అఘోరీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఆలయం వద్ద హల్చల్ చేసింది. ఆలయం వెలుపలకి వచ్చి తన వద్ద గల తల్వార్ తీసుకొని స్థానిక భక్తులను భయభ్రాంతులకు గురిచేసింది. ఈ దృశ్యాలను బిగ్ టీవీ ప్రతినిధి చిత్రీకరిస్తుండగా, మొబైల్ ఫోన్ లాక్కొని నేలకేసి బలంగా కొట్టింది. ఈ ఘటనతో స్థానికులు వెంటనే పోలీసుల కు సమాచారం అందించారు. పోలీసులు ఆలయం వద్దకు చేరుకొని అఘోరీకి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. స్థానిక భక్తులు కూడ ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అఘోరీ నిర్వాకంతో కొందరు భక్తులకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. అఘోరీ ప్రవర్తిస్తున్న తీరు కేవలం ప్రచారం కోసమే చేస్తుందన్న ఆరోపణలు తాజా ఘటనతో వినిపిస్తున్నాయి.

# మైనర్ గ్యాంగ్ రేప్ కేసులో నిందితులకు 25 ఏళ్ల జైలు

**హైదరాబాద్ :** 14 ఏళ్ల మైనర్ లంబాడా అమ్మాయిపై నలుగురు యువకులు అత్యాచారం చేశారు. ఈ ఘటన రెండు సంవత్సరాల క్రితం చత్రినాక వద్ద చోటు చేసుకుంది. నిందితులు, అమ్మాయిని మాయమాటలు చెప్పి ఓ ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ ఆమెకు మద్యం తాగించేందుకు యత్నించారు. ఆమె నిరాకరించగా, నిందితులు ఆమెను లైంగికంగా వేధించారు. ఒకరు ఆమె పొట్టపై తన్నడంతో, ఆమె అచేతనంగా పడిపోయింది. కొన్ని గంటల తర్వాత, ఆమె స్పృహ లోకి వచ్చింది. తన బట్టలు చిరిగిపోయి ఉన్నాయని, శరీరంలో నొప్పిగా అనిపించిందని తెలిపింది. ఆపై, అక్కడి నుంచి బయటకు వచ్చి పరుగెత్తి.. తల్లిదండ్రులకు జరిగిన విషయం వివరించింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిందితులపై సామూహిక అత్యాచారం, లైంగిక వేధింపు కేసు నమోదైంది.న్యాయ విచారణలో నిందితులు అమ్మాయిని వివాహం చేసుకోవాలని కోరారు. అయితే ఆమె న్యాయపరమైన పోరాటాన్ని కొనసాగించింది. మేజిస్ట్రేట్ సమక్షంలో నిర్వహించిన ఐడెంటిఫికేషన్ పరేడ్‌లో, బాలిక నిందితులను స్పష్టంగా గుర్తించింది. కోర్టులో పలుమార్లు నిందితుల తరపు న్యాయవాదులు క్రాస్ ఎక్జామినేషన్ చేసినా బాలిక ధైర్యంగా నిలబడిందని ఒక పోలీసు అధికారి తెలిపారు. కోర్టు బాలికకు రూ.7 లక్షల పరిహారం మంజూరు చేసింది. అయితే, బాలికను ఈ ప్రమాదంలోకి లాగిన స్నేహితురాలు ఇంకా జువెనైల్ న్యాయ మండలిలో విచారణ ఎదుర్కొంటోంది.ఘటన జరిగిన సమయంలో బాధితురాలు మైనర్ గా ఉన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితులకు కోర్టు కఠినమైన శిక్ష విధించింది. ఇద్దరు నిందితులకు 25 సంవత్సరాల శిక్ష విధించగా, మరో ఇద్దరికి 5 సంవత్సరాల శిక్ష విధించింది. ఘటన అనంతరం బాధిత బాలికను వివాహం చేసుకునేందుకు నిందితులు సిద్ధ పడ్డారు. కానీ బాలిక న్యాయపరమైన పోరాటాన్ని కొనసాగించి నిందితులకు శిక్ష పడేలా పోరాటం చేసిందని పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య

**నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ :** ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందుతోందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఏర్పాటుచేసిన సోషల్ సైన్స్ ప్రదర్శనశాలను కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన ఫెరియో ఫెస్టా, కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ మహిళా కళాశాలలో 2700 మంది విద్యార్థినిలు అభ్యసించడం గొప్ప విషయం అన్నారు. వీరంతా విజయం సాధించి వివిధ రంగాల్లో స్థిరపడాలని, తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఆర్థికంగా బాగుంటేనే మంచి చదువు చదవగలమని భావనను విడనాడాలని అన్నారు. ప్రభుత్వ రంగంలో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులో ఉందన్నారు. జిల్లా యంత్రాంగం తరపున కళాశాలకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఇంటర్ విద్యార్థులు ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణాన్ని సందర్శించేలా చూడాలని బాలికల అభివృద్ధి అధికారి కృపారాణిని ఆదేశించారు. అనంతరం కళాశాలలో డిపార్ట్మెంట్ వారీగా ఏర్పాటు చేసిన తరగతి గదులను, ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన ఆకట్టుకుంది. ఎన్.సి.సి విద్యార్థులు కలెక్టర్ కు గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ప్రిన్సిపాల్ టీ.భాగ్యలక్ష్మి, ఎన్సిసి డాక్టర్ లెఫ్టినెంట్ ఆయేషా షేక్, అధ్యాపకులు, వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చాం.. అమలు చేశాం?

**రైతుల ఖాతాలో జమ అవుతున్న "రైతు భరోసా" అమౌంట్..**

**రైతు సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట...**

**ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**వనపర్తి :** ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం పాటుపడిందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలలో భాగంగా జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించిన డబ్బులను జమ చేస్తామని పేర్కొన్న రేవంత్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారమే సోమవారం నుంచి రైతు ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేస్తుందన్నారు. ఇందుకు సంబంధించి రైతన్నల ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు మెసేజ్లు వస్తుండడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు.బీఆర్ఎస్ చేసిన అప్పుకు సంబంధించి నెల నెల వడ్డీ చెల్లిస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోపక్క రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుబడి ఉందని ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## హత్య చేసిన తర్వాతే సినిమాకి

**హైదరాబాద్ :** మీర్‌పేట్ మహిళ హత్య కేసు గురించి షాకింగ్ వివరాలు వెలువడుతూనే ఉన్నాయి. మాజీ సైనికుడు తన భార్యను నరికి, ఆమె శరీర భాగాలను బకెట్‌లో ఎలక్ట్రిక్ హీటర్‌తో ఉడికించాడు. ఆపై ఎముకలను పొడి చేసి.. హత్య నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఇందులో భాగంగానే వాటిని నీటిలో పారేశాడు. ఈ మర్డర్ కేసుపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. గురుమూర్తికి ఇంకా ఎవరైనా సహకరించారనే అనే కోణంలో విచారణ జరుగుతున్నారు. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం వెల్లడైంది.జిల్లెలగూడలో నివాసం ఉంటున్న గురుమూర్తి.. జనవరి 15న సంక్రాంతి రోజున తన భార్య వెంకట మాధవిని హత్య చేశాడు. ఆ తర్వాత తన స్నేహితుడితో కలిసి వెళ్లడానికి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా టిక్కెట్లు బుక్ చేసుకున్నాడు. ఈ హత్యకు సంబంధించి పోలీసులు అతని స్నేహితుడిని విచారణ కోసం పిలిపించినట్లు సమాచారం. అతనే ఈ విషయాన్ని పోలీసులకు చెప్పినట్టు తెలిసింది.అటు గురుమూర్తి కాల్ డేటాను కూడా పోలీసులు పరిశీలించారు. తన భార్యను హత్య చేసిన తర్వాత గురుమూర్తి 8 కాల్స్ చేశాడని.. వాటిలో ఒకటి బడంగ్‌పేట్‌లో నివసిస్తున్న తన సోదరికి అని పోలీసులు గుర్తించారు. మిగతా 7 కాల్స్‌పైనా పోలీసులు ఫోకస్ పెట్టారు. హత్యకు ముందు, హత్య తర్వాత అతను ఎవరెవరికి కాల్ చేశాడో వివరాలు సేకరించి, వారిని కూడా విచారణకు పిలుస్తున్నారుగురుమూర్తి.. కామెడీ థ్రిల్లర్ 'సూక్ష్మదర్శిని' సినిమాను ఓటీటీలో చూశాడు. ఆ సినిమా ఉన్నట్టు మాధవిని హత్యచేసి.. ఆధారాలు మాయం చేయాలనుకున్నాడు. డీఎన్ఏ, క్లూస్ టీం నివేదికలు వచ్చిన తర్వాత ఈ కేసులో దర్యాప్తు మరింత ముందుకు సాగే అవకాశం ఉంది. మరోవైపు శరీర భాగాలను ఉడికించడానితి ఉపయోగించిన బకెట్, పాత్రలు, ఎముకలను రుబ్బుకోవడానికి ఉపయోగించే పరికరాలు, ఇతర వస్తువులను కోర్టులో సాక్ష్యంగా చూపించాలని పోలీసులు భావిస్తున్నట్టు తెలుస్తోంది.సూక్ష్మదర్శిని సినిమాలో ఇంట్లో వారి మాట వినకుండా పెళ్లి చేసుకుని.. బాలికను దత్తత తీసుకున్న కూతురిని.. ఆమె తల్లి కొడుకుతో కలిసి హత్య చేస్తుంది. శవాన్ని మాయం చేయడానికి ఇంట్లో చిన్న నీళ్ల ట్యాంకు ఏర్పాటు చేస్తుంది. అందులో యాసిడ్, రసాయనాలు కలిపి శవాన్ని ఆ ట్యాంకులో వేస్తారు. యాసిడ్, రసాయనాలు శవాన్ని కరిగించి ద్రవంగా మార్చేస్తాయి. ఆ నీటిని వాష్ రూమ్ ద్వారా ఫ్లష్ చేసేస్తారు. కరిగిపోని ఎముకలను చిన్న చిన్న ముక్కలుగా చేసి.. ఆ తర్వాత పొడి చేసి ఫ్లష్ ద్వారా డ్రైనేజీలోకి వదిలేస్తారు. గురుమూర్తి కూడా ఇలాగే ప్లాన్ చేశాడు. కానీ దొరికిపోయాడు.

## అమీనాపూర్‌లో

## హైడ్రా దూకుడు

**హైదరాబాద్ :** అమీన్‌పూర్‌లో మరోసారి హైడ్రా కూల్చివేతలు మొదలుపెట్టింది. ఏపీకి చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే అక్రమంగా కట్టిన గోడను కూల్చివేసింది. గతంలో ప్రహరీ గోడను కూల్చివేశారు అధికారులు. తిరిగి తిరిగి ప్రహరీ గోడను నిర్మించడంతో మరోసారి కూల్చివేసి నేలను చదును చేసింది.సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పరిధిలో హైడ్రా స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. పెద్ద చెరువు వద్దు కొంత భూమిని వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే, అతని అనుచరులు కబ్జా చేశారు. అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించారు. వాటిని మంగళవారం ఉదయం కూల్చివేసింది హైడ్రా.2006 నుండి ఈ అంశంపై పోరాడుతున్నారు బాధితులు. ఏళ్లుగా పోరాటం చేస్తున్నా పట్టించుకోలేదు. చివరకు నాలుగు నెలల కిందట హైడ్రాను ఆశ్రయించారు బాధితులు. హైడ్రా కూల్చివేతల తర్వాత కొద్దిరోజులకే ఐరన్ ఫెన్సింగ్ వేసిన కబ్జా దారులు. మరోసారి హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు బాధితులు. మళ్ళీ కూల్చివేతలు చేపట్టింది హైడ్రా.అమీన్ పూర్ పెద్ద చెరువుకు అనుకుని ఉన్న పద్మావతి నగర్ లే అవుట్ 24 ఎకరాల్లో విస్తరించింది. రాజకీయ పలుకుబడితో లేఅవుట్‌లో కొంత భూమిని కబ్జా చేసి ప్రహరీ నిర్మించారు కబ్జాదారులు. మొత్తం 294 ప్లాట్స్‌తో పద్మావతి నగర్ లే అవుట్ ఏర్పాటు చేశారు. గుడి భూములను కబ్జా చేశారన్నది స్థానికుల మాట. హైడ్రా కదలికతో మాకు న్యాయం జరిగింది అని హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్లాట్ల ఓనర్లు.

# ఉసిరి రసం వీరికి విషంతో సమానం!



ఆరోగ్య సిరి.. ఉసిరి అనే విషయం దాదాపు మనందరికీ తెలిసిందే. ఉసిరి ప్రయోజనాల గురించి ఇప్పటి వరకు చాలా విన్నాం. ముఖ్యంగా చలికాలంలో ఉసిరికాయ తినడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది విటమిన్ సి మంచి మూలం. ఇది కాకుండా, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి1, విటమిన్ ఇ, కాల్షియం, ఐరన్, ఫైబర్, అనేక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఉసిరిలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇది ఆరోగ్యానికే కాకుండా జుట్టుకు, చర్మానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. అయితే, కొంతమందికి ఉసిరి పడదు. అలాంటి వారిలో శరీరంపై ప్రతికూల ప్రభావాలను చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉసిరితో సైడ్ ఎఫెక్ట్స్ ఏంటి..? జీర్ణ సమస్యలు ఉన్నవారు: మీకు జీర్ణ సమస్యలు ఉంటే, మీరు ఉసిరి రసం తాగకూడదు. ఉసిరికాయలో అధిక ఫైబర్ కంటెంట్ ఉన్నందున, దాని ఆమ్లత్వం జీర్ణవ్యవస్థను చికాకుపెడుతుంది. ఇది యాసిడ్ రిఫ్లక్స్ లేదా గుండెల్లో మంటకు కారణం కావచ్చు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు: ఉసిరి రసంలో అధిక పొటాషియం ఉంటుంది. అందువల్ల, మీకు కిడ్నీ సమస్యలు ఉన్నట్లయితే, మీరు ఉసిరి రసం తాగకుండా ఉండాలి. లేదంటే కిడ్నీలు పాడైపోయే ప్రమాదం ఉంది. అదేవిధంగా ఇందులో ఉండే విటమిన్ సి కిడ్నీలో రాళ్లను ఏర్పరుస్తుంది. అసిడిటీ సమస్య ఉన్న వ్యక్తులు: మీకు అసిడిటీ సమస్య ఉంటే ఉసిరికాయను తినకూడదు. ఉసిరి జ్యూస్‌లాంటిది కూడా తాగకూడదు. ఎందుకంటే ఇందులో ఉండే పుల్లని గుణాలు సమస్యను మరింత పెంచుతాయి. అలాగే, దంతక్షయం వంటి నోటి సమస్యలు ఉంటే ఉసిరి రసం తాగడం మానుకోవాలని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఉసిరి రసం తీసుకోవడం వల్ల పంటి ఎనామిల్ దెబ్బతింటుంది. శస్త్రచికిత్స: మీరు ఇటీవలే ఏదైనా శస్త్రచికిత్స చేయించుకున్నట్లయితే లేదా శస్త్రచికిత్స చేయించుకోబోతున్నట్లయితే, ఆమ్లా జ్యూస్ తాగవద్దు. మీరు దానిని త్రాగితే, మీ రక్తస్రావం అనేక రెట్లు పెరుగుతుంది. ఉసిరికాయ రసం తీసుకోవడం వల్ల రక్తం పలచబడుతుంది. కాబట్టి, మీకు బీపీ సమస్య ఉంటే, మీరు ఈ జ్యూస్ తాగకుండా ఉండాలి. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు: గర్భిణీలు ఉసిరి రసం తాగడం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. ఎందుకంటే ఉసిరి రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కడుపులో దృఢత్వం, ఒత్తిడి వంటి సమస్యలు వస్తాయి. ఉసిరి రసానికి రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించే గుణం ఉంది. కాబట్టి డయాబెటిక్ పేషెంట్లు దీనిని ఎక్కువ మోతాదులో తీసుకుంటే వారు ఊహించని సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది.

## ఉదయాన్నే ఈ వాటర్ తాగండి!



ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న ఓక్రా వాటర్ తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. విటమిన్ కె, కాల్షియం సమృద్ధిగా ఉండే ఓక్రా వాటర్ బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకలను బలపరుస్తుంది. ఓక్రా వాటర్ తాగడం వల్ల కంటి చూపు కూడా మెరుగుపడుతుంది. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న లేడీఫింగర్ వాటర్ చర్మానికి కూడా మేలు చేస్తుంది. లేడీఫింగర్స్.. అదే బెండకాయ.. చాలా మందికి ఇష్టమైన కూరగాయ. అంతేకాదు.. బెండకాయలో విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు మొదలైనవి సమృద్ధిగా ఉంటాయి. అయితే, బెండకాయను కూరగా, ఫ్రైగా మాత్రమే కాదు.. బెండకాయ నీటిని తయారు చేసి కూడా తీసుకుంటారు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నీటిని తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. లేడీఫింగర్‌లో ఉండే ఫైబర్ దీనికి సహాయపడుతుంది. తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగిన లేడీఫింగర్ వాటర్ ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఆకలి తగ్గుతుంది. దీంతో వేగంగా బరువు తగ్గుతారు. బెండకాయ నీటిలో లభించే విటమిన్లు,ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. విటమిన్ ఎ, సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న లేడీఫింగర్ వాటర్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఫైబర్ అధికంగా ఉండే ఓక్రా వాటర్‌ను ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. బెండకాయలో సల్యూబుల్ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో గ్లూకోజ్ ఆకర్షణను తగ్గించి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. బెండకాయ నీటిని ప్రతిరోజూ తాగడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుకోవచ్చు. బెండకాయలో ఉండే రసాయనం పొట్టలోని ఆమ్లాలను తటస్థం చేయడంలో సహాయపడుతుంది, తద్వారా గ్యాస్, అజీర్ణం, కడుపు సమస్యలను నివారించవచ్చు. ఫైబర్, యాంటీ ఆక్సిడెం ట్లు పుష్కలంగా ఉన్న ఓక్రా వాటర్ తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. విటమిన్ కె, కాల్షియం సమృద్ధిగా ఉండే ఓక్రా వాటర్ బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకలను బలపరుస్తుంది. ఓక్రా వాటర్ తాగడం వల్ల కంటి చూపు కూడా మెరుగుపడుతుంది. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న లేడీఫింగర్ వాటర్ చర్మానికి కూడా మేలు చేస్తుంది.

## అంజీర పండ్లను ఎవరు తినకూడదు?



అంజీర పండ్లు ఆరోగ్యానికి ఎంతో మంచిది. వీటిలో పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కానీ అంజీర పండ్లను సమతుల్య పరిమాణంలో తీసుకోవడం ఎంతో ముఖ్యం. ఎక్కువగా తీసుకోవడం వలన ఆరోగ్య సమస్యలు ఏర్పడవచ్చు. అంజీర పండ్లలో అధికంగా పోషకాలతో పాటు, మంచి ఫైబర్ కూడా ఉంటుంది. దీనివల్ల జీర్ణవ్యవస్థ బలంగా ఉండటానికి సహాయం చేస్తుంది. ఉదాహరణకు అంజీర గింజలు మలబద్ధక సమస్యను దూరం చేసేందుకు సహాయపడతాయి. అలాగే అంజీర గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అయితే ఆహారంలో సమతుల్యత పాటించడం ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి చాలా అవసరం. అంజీర పండ్లు శరీరానికి చాలా ముఖ్యమైనవి. ఇందులోని డైటరీ ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరిచేందుకు చాలా సహాయపడుతుంది. అలాగే ఇందులోని పొటాషియం రక్తపోటును క్రమబద్ధీకరిం చడంలో అనేక విధాలుగా సహాయపడుతుంది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు, ఫైబర్ గుండె ఆరోగ్యాన్ని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. అంజీర పండ్లు శరీరంలో క్యాన్సర్ ప్రత్తులను తగ్గించడానికి కూడా సహాయపడవచ్చు. ముఖ్యంగా ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రేడికల్స్‌ను నియంత్రించి ఆరోగ్యాన్ని రక్షిస్తాయి.ప్రతి వ్యక్తి వయస్సు, ఆరోగ్య పరిస్థితి, అవసరాలకు అనుగుణంగా అంజీర పండ్ల పరిమాణం వేరుగా ఉంటుందంటున్నారు వైద్య నిపుణులు. సాధారణంగా రోజుకు 2-3 అంజీర పండ్లు తింటే ఆరోగ్యానికి మంచిది. అయితే ఈ పరిమాణం సాంకేతికంగా పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. కానీ డైట్ ఫాలో అయ్యే వారు మాత్రం తమ వైద్యులను లేదా డైటిషన్ ను అడిగి తీసుకోవడం మంచిది. అంజీర పండ్లలో అధిక మొత్తంలో కేలరీలు ఉంటాయి. గర్భిణీ స్త్రీలు ఇలాంటి అధిక కేలరీలు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి నష్టం కలుగుతుంది. పాలిచ్చే మహిళలకు కూడా వీటిని ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. అంజీర పండ్లలో అధిక చక్కెర ఉంటుంది. అందువల్ల మధుమేహం ఉన్నవారు ఈ పండ్లను తినడం మంచిది కాదు. కొంతమంది వ్యక్తులకు అంజీర పండ్లతో అలెర్జీ ఉండవచ్చు. అలాంటివారు అంజీర పండ్లను తీసుకోవడం ముందే వైద్యులను సంప్రదించడం మంచిది. జీర్ణవ్యవస్థకు సంబంధించి సమస్యలు ఉన్నవారు ఈ పండ్లను తినడం వలన నష్టం జరగవచ్చు.

## గుండెపోటును నివారించే ఫలం!



డ్రాగన్ ఫ్రూట్ రోజూ తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు పనితీరు మెరగవుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యల్ని, మలబద్ధకం వంటి సమస్యల్ని దూరం చేస్తాయి. వీటితో పాటు.. డ్రాగన్ ఫ్రూట్‌లో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఎముకలు బలంగా మారతాయి. డ్రాగన్ ఫ్రూట్‌లో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ని నాశనం చేసి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల్ని దరి చేరకుండా చేస్తుంది. డ్రాగన్ ఫ్రూట్‌ని సూపర్‌ఫుడ్ అంటారు. ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు ఈ పండును రెగ్యులర్ గా తినాలి..డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. పెద్ద మొత్తంలో ఫైబర్‌తో పాటు, ఇందులో ఫైటోన్యూట్రియెంట్లు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, కెరోటిన్, ప్రోటీన్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ డ్రాగన్ ఫ్రూట్ మధుమేహం, క్యాన్సర్, డెంగ్యూ లేదా కడుపు సంబంధిత సమస్యల నుండి మిమ్మల్ని కాపాడుతుంది. కాబట్టి ఈ డ్రాగన్ ఫ్రూట్ మధుమేహాన్ని ఎలా అదుపు చేస్తుందో తెలుసుకుందాం. డ్రాగన్‌ఫ్రూట్‌ని పోషకాల స్టోర్ హౌస్ అని కూడా అంటారు. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు అధికంగా ఉన్నాయి. మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్, ఖనిజాలు ఎక్కువగా ఉన్నాయి. విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల.. మీ ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. అంతేకాకుండా.. బి1, బి2, బి3 విటమిన్లు కూడా ఈ పండులో ఉన్నాయి. డ్రాగన్ ఫ్రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తంలో షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. ఈ పండు ఇన్సులిన్ రెస్టిన్సెన్‌ను పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. డ్రాగన్ ఫ్రూట్ రోజూ తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు పనితీరు మెరగవుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యల్ని, మలబద్ధకం వంటి సమస్యల్ని దూరం చేస్తాయి. వీటితో పాటు.. డ్రాగన్ ఫ్రూట్‌లో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఎముకలు బలంగా మారతాయి. డ్రాగన్ ఫ్రూట్‌లో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ని నాశనం చేసి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల్ని దరి చేరకుండా చేస్తుంది.

## పెట్రోలియం జెల్లీతో లాభాలున్నాయా?



పెట్రోలియం జెల్లీ అనేది చలికాలంలో చాలా ఉపయోగకరమైన మాయిశ్చరైజర్. ఇది చర్మంలో తేమను నిలిపేందుకు సహాయపడుతుంది. చర్మ సమస్యలను తగ్గిస్తుంది. పెట్రోలియం జెల్లీ మేకప్ రిమూవర్‌గా కూడా ఉపయోగపడుతుంది. పాదాల పగుళ్ళు, స్కిన్ దురద వంటి సమస్యలకు ఇది చక్కటి పరిష్కారం. పెట్రోలియం జెల్లీ అనేది చలికాలంలో ఎక్కువగా వాడే సాధారణ మాయిశ్చరైజర్ అని అందరికీ తెలుసు. కానీ దీంతో ఇంకెన్నో ఉపయోగాలు కూడా ఉన్నాయి. పెట్రోలియం జెల్లీని చర్మ సంబంధిత సమస్యలు, పగిలిన పెదాలు, ఎగ్జిమా వంటి పరిస్థితులకు ఉపయోగిస్తాం. పెట్రోలియం జెల్లీని ఖనిజ నూనెలు, మైనపు మిశ్రమాలతో తయారు చేస్తారు. ఇది చర్మంలో తేమను నిలిపేందుకు సహాయపడుతుంది. స్కిన్‌పై పెట్రోలియం జెల్లీ రాస్తే చర్మం మాయిశ్చరైజ్ అవుతుంది. దీంతో చర్మ సమస్యలు తగ్గుతాయి. ఎగ్జిమా వంటి ఇరిటేషన్ కూడా తగ్గుతుంది. ఈ పెట్రోలియం జెల్లీ మేకప్ రిమూవ్ చేయడానికి చాలా ఉపయోగకరమైనది. మేకప్‌ను తొలగించేందుకు పెట్రోలియం జెల్లీ మరింత సమర్థవంతంగా పనిచేస్తుంది. కాటన్ ప్యాడ్‌తో పెట్రోలియం జెల్లీను అప్లై చేసి మేకప్‌ను సులభంగా తొలగించవచ్చు. పాదాల పగుళ్లు, స్కిన్ దురద వంటి సమస్యలకు కూడా పెట్రోలియం జెల్లీ చాలా సహాయపడుతుంది. ఎప్పటికప్పుడు పాదాలపై దీన్ని రాసి, రాత్రంతా పెట్టుకుంటే పగుల్లు తగ్గుతాయి. అలాగే మంటలతో బాధపడుతున్న ప్రాంతాల్లో కూడా దీనిని రాసి నొప్పి తగ్గించుకోవచ్చు. జుట్టు చిట్లిపోతున్నవారికి పెట్రోలియం జెల్లీ జుట్టు చివరలపై అప్లై చేయడం వల్ల చిట్లడం తగ్గుతుంది. దీని వలన జుట్టు పెరుగుతుంది. అలాగే పెట్రోలియం జెల్లీని తల మీద అప్లై చేసి అరగంట తర్వాత శాంపూలతో తలస్నానం చేస్తే.. తలలో పేలు, దురద తగ్గిపోతాయి.చిన్నపిల్లల దగ్గర డైపర్ రాషెస్ కారణంగా చర్మ సమస్యలు వచ్చి ఉండవచ్చు. ఇలాంటి సందర్భాల్లో పెట్రోలియం జెల్లీ చాలా సహాయపడుతుంది. దీన్ని రెగ్యులర్‌గా వాడితే చర్మ సమస్యలు తగ్గుతాయి. స్కిన్ డ్రైగా మారిన వారికి పెట్రోలియం జెల్లీ చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి ఒక గొప్ప పరిష్కారం. చలికాలంలో ఈ జెల్లీ వాడడం వల్ల చర్మం పొడిగా మారదు. ఇది ఎగ్జిమా, సోరియాసిస్ వంటి సమస్యలకు కూడా నివారకారిగా పనిచేస్తుంది. పెట్రోలియం జెల్లీ అనేక ప్రయోజనాలను కలిగి ఉంది. దీన్ని వివిధ చర్మ సమస్యల కోసం ఉపయోగించి మీరు మంచి ఫలితాలు పొందవచ్చు.

## బిజినెస్

# బంగారం ధర లక్షమార్క్?

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతూ ఉంటాయి.. ఒక్కోసారి ధరలు తగ్గితే మరికొన్ని సార్లు పెరుగుతుంటాయి.. అయితే.. గత కొంత కాలం నుంచి బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.. ప్రస్తుతానికి బంగారం ధర 82వేలు దాటేసింది. మున్ముందు లక్షమార్క్‌ను దాటే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పసిడి కొనడం ఇక కలేనా? అసలు గోల్డ్ రేట్లు అమాంతం పెరగడానికి కారణాలేంటి? స్థిరంగా ఉన్న బంగారం ధర ఒక్కసారిగా పెరిగిపోయింది. అయితే పసిడి ధర పెరగడానికి చాలా కారణాలు కనిపిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక పసిడి ధర తగ్గుతుందని అందరు భావించారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. ట్రంప్ రాగానే పాలసీలు మార్చడంతో గ్లోబల్ ఇన్వెస్టర్లలో గందరగోళం నెలకొంది. స్టాక్‌మార్కెట్‌లో తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. ఆ మొత్తాన్ని బంగారం కొనుగోళ్ల వైపు మళ్లిస్తున్నారు. ఆర్బీఐతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లు విపరీతంగా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. ఇది కూడా బంగారం ధరలు పెరగడానికి కారణంగా కనిపిస్తున్నాయి. యుద్ధ భయాలు కూడా గోల్డ్ రేట్లపై ప్రభావం చూపిస్తున్నాయి. చాలామంది స్టాక్‌మార్కెట్‌లు అంత సేఫ్ కాదన్న అంచనాతో ఉన్నారు. దీంతో బంగారంపైనే భారీగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఫైనల్‌గా పసిడి ధర ఆల్ టైమ్ రికార్డ్ వైపుగా దూసుకెళ్తోంది. అతి త్వరలో లక్ష రూపాయల మార్క్‌ను టచ్ చేయడం ఖాయమన్న



అంచనాలు ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ రేట్లు భారీగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో దేశీయ గోల్డ్ రేట్లు ఇంకా పెరుగుతాయా? బడ్జెట్లో ఎలాంటి నిర్ణయాలు ఉండే అవకాశం ఉంది? ఫిబ్రవరి 1 తర్వాత బంగారం పయనం ఎటు అన్న చర్చ జోరందుకుంది. బంగారం ధరలు కట్టడి చేసేందుకు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్‌లో కీలక నిర్ణయాలు తీసుకోవాలని సగటు పసడి ప్రియులు కోరుతున్నారు. గతేడాది జులైలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. దీంతో గోల్డ్ రేట్లు ఒక్కసారిగా దిగి వచ్చాయి. మళ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టే సమయం వచ్చేసింది. ఈ క్రమంలో మరోసారి సుంకాలు తగ్గించి బంగారం ధరల పెరుగుదలను కట్టడి చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు. జులై, 2024లో బంగారం దిగుమతులపై సుంకాలు తగ్గిచడంతో ఆ తర్వాతి నెల ఆగస్టు 2024లో బంగారం దిగుమతులు 104 శాతం పెరిగాయి. బంగారం రేట్లు పెరిగేందుకు కస్టమ్స్ డ్యూటీ పెంచడం ఒక్కటే కారణం కాదని నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్‌లో ప్రభుత్వం సుంకాలు పెంచకపోయినా దేశీయంగా బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

### ఐఫోన్ 15పై రూ.19 వేల తగ్గింపు!



ఐఫోన్.. ప్రపంచ వ్యాప్తంగా ఈ ఫోన్‌కు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ప్రతి ఏడాది ఒక మోడల్‌ను విడుదల చేస్తుంటుంది కంపెనీ. గత ఏడాది ఐఫోన్ 16ను మార్కెట్లో విడుదల చేసింది. అయితే ఐఫోన్ 15పై ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. కేవలం తక్కువ ధరల్లోనే ఈ ఫోన్ కొనుగోలు చేయవచ్చు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లలో చాలా కాలంగా ఆఫర్లు కొనసాగుతుంటాయి. ఇందులో చాలా ఆపిల్ ఉత్పత్తులు తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయి. అయితే, ప్రస్తుతం ఈ రెండు ప్లాట్‌ఫారమ్‌ల కంటే మెరుగైన డీల్స్ౄఖువ్ఎ మాల్‌లో అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం ఇూష్ట్రశీఅవ15 ఇక్కడ అతి తక్కువ ధరకు అందుబాటులో ఉంది. దాదాపు రూ.80 వేలకు లాంచ్ అయిన ఐఫోన్ 15 ప్రస్తుతం ఎలాంటి ఆఫర్ లేకుండా రూ.38,940కే అందుబాటులో ఉంది. దీనితో పాటు, అమెజాన్ ఫోన్లపై కూడా గొప్ప ఆఫర్లను అందిస్తోంది. ప్రస్తుతం ఇూష్ట్రశీఅవ 15 ౄఖువ్ఎ మాల్‌లో కేవలం 38,940 రూపాయలకు తగ్గింపుతో అందుబాటులో ఉంది. ఈ ఫోన్ ఏ బ్యాంక్ ఆఫర్ లేదా ఎక్స్ఛేంజ్ ఆఫర్ అందుబాటులో లేనప్పటికీ, అమెజాన్ ఐఫోన్ 15ని రూ. 19,901 భారీ తగ్గింపుతో కొనుగోలు చేసే అవకాశాన్ని అందిస్తోంది. అదనంగా కొనుగోలుదారులు అదనపు క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను పొందవచ్చు. ధర మరింత తగ్గుతుంది. అమెజాన్ ఐఫోన్ 15 ధరను రూ. 79,900 నుండి రూ. 59,999కి తగ్గించింది. ఇది రూ. 19,901 భారీ తగ్గింపును ఇచ్చింది. కానీ ూఝఓశీఅౄఖుఎ ×జ×జ× క్రెడిట్ కార్డ్ వినియోగదారులు తమ కొనుగోళ్లపై 5% అదనపు క్యాష్‌బ్యాక్‌ని పొందవచ్చు. ఇ-కామర్స్ దిగ్గజం ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను కూడా అందిస్తోంది. ఇక్కడ వినియోగదారులు తమ పాత స్మార్ట్‌ఫోన్‌లను మార్పిడి చేసుకోవచ్చు. ఫోన్ స్థితి, మోడల్‌ను బట్టి రూ. 45,200 వరకు తగ్గింపును పొందవచ్చు. ఈ డీల్ ఐఫోన్ 15ని గతంలో కంటే మరింత సరసమైనదిగా చేస్తుంది.

### రూపాయి వెలవెల



ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ వెలవెల పోతోంది. భారత స్టాక్ మార్కెట్లలో తీవ్ర అమ్మకాల ఒత్తిడికి తోడు విదేశీ మారకం నిల్వలు కరిగిపోవడంతో సోమవారం అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత క్షీణించింది. డాలర్‌తో రూపాయి విలువ 11 పైసలు పతనమై డాలర్‌తో 86.33 కనిష్ట స్థాయికి దిగజారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య టారీఫ్ భయాలు రూపాయిపై ఒత్తిడిని పెంచుతున్నాయి. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో 86.35 వద్ద తెరుచుకున్న రూపాయి విలువ.. ఇంట్రాడేలో ఏకంగా 86.45 కనిష్ట స్థాయిని తాకింది. శుక్రవారం సెషన్‌లోనూ రూపాయి విలువ 22 పైసలు పతనమయ్యింది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, ఇతర దేశీయ బలహీన సూక్ష్మ ఆర్థికాంశాలు రూపాయి విలువను ఒత్తిడికి గురి చేస్తున్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు బ్యారెల్ ధర 0.19 శాతం పెరిగి 78.65 డాలర్లకు చేరింది. ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడానికి తోడు భారత విదేశీ మారకం నిల్వలు జనవరి 17తో ముగిసిన వారంలో 1.88 బిలియన్ డాలర్లు తరిగి 623.983 బిలియన్ డాలర్లకు పడిపోవడం భారత కరెన్సీపై ప్రతికూల ప్రభావం చూపింది. రూపాయి పతన పరిస్థితి ఇలాగే కొనసాగితే దిగుమతి ఉత్పత్తులు మరింత ప్రియం కావడంతో పాటు విదేశీ అప్పు చెల్లింపులు భారం కానున్నాయి. దీంతో ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనుంది.

# మీ కారు, బైక్‌కు ఇన్సూరెన్స్ లేదా?

భారతదేశంలోని అన్ని వాహనాలకు థర్డ్ పార్టీ బీమా తప్పనిసరి అయింది. ఇందులో ద్విచక్ర, ఫోర్ వీలర్ వాహనాలు ఉన్నాయి. మీకు కారు లేదా బైక్-స్కూటర్ ఉన్నా వాటికి బీమా చేయడం ముఖ్యం. ఇప్పుడు భారతీయ రోడ్లపై థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టవిరుద్ధం. వాహనాల విషయంలో నిబంధనలు రోజురోజుకు మారిపోతున్నాయి. మారిన రూల్స్‌ను ముందుస్తగా గమనిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కొత్త నిబంధనల ప్రకారం, మీ వాహనానికి బీమా అనేది తప్పనిసరిగ్గా ఉండాల్సిందే. లేకుంటే మీరు మీ వాహనానికి చెల్లుబాటు అయ్యే థర్డ్-పార్టీ బీమా లేకుండా ఇంధనం (పెట్రోల్ లేదా డీజిల్) కొనుగోలు చేయలేరు. ఇంధనం కోసం మాత్రమే కాదండోయ్.. మీరు ఖీూూఖుస్త్ర కోసం ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లు కూడా చూపించవలసి ఉంటుంది. అంటే మీరు మీ వాహనంలో చెల్లుబాటు అయ్యే థర్డ్-పార్టీ బీమా పాలసీని కలిగి ఉంటే, అది కూడా ఫాస్ట్‌ట్యాగ్‌కి లింక్ చేయాల్సి ఉంటుంది. మీకు థర్డ్-పార్టీ ఇన్సూరెన్స్ ప్రూఫ్ ఉంటే మాత్రమే, మీరు మీ వాహనంలో పెట్రోల్, డీజిల్‌ను వేసుకోవచ్చు. దీంతో ఇతర ప్రయోజనాలను కూడా పొందవచ్చు. లేకుంటే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఇన్సూరెన్స్ లేకుండా రోడ్లపై డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. ఇంధనం కొనుగోలు చేయడానికి, ఫాస్ట్‌ట్యాగ్, పొల్యూషన్, లైసెన్స్ సర్టిఫికేట్‌లను పొందడానికి వాహనాలకు బీమా రుజువును చూపించడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. భారతదేశం లోని అన్ని వాహనాలకు థర్డ్ పార్టీ బీమా తప్పనిసరి అయింది. ఇందులో ద్విచక్ర, ఫోర్ వీలర్ వాహనాలు ఉన్నాయి. మీకు కారు లేదా బైక్-స్కూటర్ ఉన్నా వాటికి బీమా చేయడం ముఖ్యం. ఇప్పుడు భారతీయ రోడ్లపై థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టవిరుద్ధం. దీని కోసం మీరు జరిమానా కూడా చెల్లించవలసి ఉంటుంది. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ మీ వాహనం వల్ల థర్డ్ పార్టీలకు కలిగే నష్టం నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. మీరు ప్రమాదంలో చిక్కుకున్నట్లయితే, మీ థర్డ్ పార్టీ బీమా నష్టాన్ని కవర్ చేస్తుంది.



## స్పోర్ట్స్

### అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో అదరగొట్టిన తెలంగాణ అమ్మాయి త్రిష..

# 53 బంతుల్లో అజేయ సెంచరీ!

ఐసీసీ వుమెన్స్ అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష అదరగొట్టింది. మంగళవారం స్కాట్‌లాండ్‌తో జరిగిన సూపర్ సిక్స్ మ్యాచ్‌లో కేవలం 53 బంతుల్లోనే అజేయ సెంచరీ సాధించి రికార్డును నెలకొల్పింది. వుమెన్స్ అండర్-19 ప్రపంచ కప్‌లో సెంచరీ సాధించిన తొలి వుమెన్స్ క్రికెటర్‌గా నిలిచింది. అదే సమయంలో బంతితోనూ రాణించి మూడు వికెట్లు పడగొట్టింది. మలేషియాలో జరుగుతున్న అండర్-19 వరల్డ్ కప్ సూపర్ సిక్స్ మ్యాచ్‌లో స్కాట్‌లాండ్‌తో టీమిండియా తలపడింది. స్కాట్లాండ్ టాస్ గెలిచి ఫీల్డ్ ఎంచుకుంది. ఓపెనర్లు కమలిని, గొంగడి త్రిష చెలరేగి ఆడారు. ఓపెనర్లు కమలినీ, త్రిష గొంగాడి బౌండరీలతో స్కోర్ బోర్డును పరుగులెత్తించారు. పవర్‌ప్లే ముగిసే సమయానికి భారత్ 67-0తో బలమైన స్కోరును సాధించింది. పది ఓవర్లు ముగిసే వరకు భారత్ వికెట్ నష్టపోకుండా 104 పరుగులతో చేసింది. ఓపెనర్లు ఇద్దరు కలిసి ప్రపంచ కప్‌లో అత్యధిక పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. తొలి వికెట్‌కు ఇద్దరు అజేయంగా 147 పరుగులు జోడించారు. మ్యాచ్‌లో ముఖ్యంగా తెలంగాణ అమ్మాయి త్రిష 59 బంతుల్లోనే 110 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. 13 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో స్కాట్లాండ్ బౌలర్లపై విరుచుకుపడింది. కమిలిని 42 బంతుల్లో 51 పరుగులు చేయగా.. మరో బ్యాట్స్‌వుమెన్ సానికా చల్కే 20 బంతుల్లో 29 పరుగులు చేసింది. ముగ్గురు చెలరేగడంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 208 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఆ తర్వాత భారీ విజయలక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ 58 పరుగులకే కుప్పకూలింది. టీమిండియా బ్యాటర్లు చెలరేగి ఆడగా.. బౌలర్లు స్కాట్లాండ్‌ను బౌలింగ్‌తో వణికించారు. ఆయుషి శుక్లా మూడు ఓవర్లు వేసి 8 పరుగులు ఇచ్చి కీలకమైన నాలుగు వికెట్లు పడగొట్టింది. వైష్ణవి శర్మ ఐదు పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీయగా.. గొంగడి త్రిష రెండు ఓవర్లు వేసి.. ఆరు పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసింది.



## ఢిల్లీ రంజీ జట్టులోకి చేరిపోయిన కోహ్లీ.. అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రాక్టీస్

ఇటీవల పేలవ ఫామ్‌తో సర్వత్రా విమర్శలు ఎదుర్కొంటున్న భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇప్పుడు తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగానే దేశవాళీలలో పుష్కరకాల సుదీర్ఘ విరామానికి తెరదించుతూ రంజీ బరిలోకి దిగబోతున్నాడు. రైల్వేస్‌తో ఈనెల 30న ప్రారంభం కానున్న మ్యాచ్‌లో ఈ పరుగుల వీరుడు ఢిల్లీ తరఫున ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగానే తాజాగా ఢిల్లీ రంజీ జట్టు లోకి కోహ్లీ చేరిపోయాడు. ముంబై నుంచి నేరుగా ఢిల్లీకి చేరుకున్న విరాట్ కోహ్లీ.. ఢిల్లీ రంజీ జట్టులోకి చేరిపోయాడు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రాక్టీస్ కూడా మొదలు పెట్టాడు. గ్రూప్ రన్నింగ్, ఫీల్డింగ్ డ్రిల్స్‌లో పాల్గొన్నాడు. ఆటగాళ్లతోకలిసి ఫుట్‌బాల్ ఆట కూడా ఆడాడు. కాగా, కోహ్లీ 2012లో చివరిసారిగా దేశవాళీల్లో ఆడిన విషయం తెలిసిందే. దేశవాళీకి రీఎంట్రీలో భాగంగా కొంతకాలంగా తనను వేధిస్తున్న బ్యాక్‌ఫుట్, ఆఫ్ సైడ్ ఆఫ్ స్టంప్ బలహీనతల నుంచి బయటపడేందుకు గాను విరాట్.. ఆర్సీబీ మాజీ కోచ్ సంజయ్ బంగర్ సమక్షంలో తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. సోమవారం కూడా కోహ్లీ.. ముంబైకి సమీపంలో ఉన్న అలీభాగ్ వద్ద బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు.




## కివీస్ ఆల్‌రౌండర్‌కు ఐసీసీ వుమెన్స్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు




న్యూఢిల్లీ: న్యూజిలాండ్ మహిళా క్రికెటర్ మెలీ కెర్‌ను.. ఐసీసీ వుమెన్స్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు వరించింది. ప్రతిష్టాత్మకమైన రేచల్ హేహెూ ఫ్లింట్ ట్రోఫీకి ఆమె ఎంపికైంది. 2024లో అద్భుతమైన మహిళా క్రికెటర్‌గా ఆమె రికార్డుకెక్కింది. క్రికెట్‌కు చెందిన మూడు ఫార్మాట్లలో కెర్ గత ఏడాది అద్భుత ప్రదర్శన ఇచ్చింది. రేచల్ హేవో ఫ్లింట్ అవార్డు కోసం లౌరా వోల్వార్డ్, చామరి ఆటపట్టు, అన్నాబెల్ సుదర్‌లాండ్ పోటీపడ్డారు. కానీ కివీస్ క్రికెటర్‌ను ఆ అవార్డు వరించింది. మూడు ఫార్మాట్లలోనూ ఆమె వరల్డ్‌క్లాస్ ఆల్‌రౌండర్‌గా నిలిచింది. ప్రపంచంలోని మేటి మహిళా లెగ్ స్పిన్ బౌలర్‌గా కెర్ కీర్తికెక్కింది. బ్యాటింగ్‌లోనూ కివీస్ లైనప్‌ను మరింత పటిష్టం చేసింది. మిడిల్ ఆర్డర్‌లో బలమైన బ్యాటర్‌గా కీలక ఇన్నింగ్స్ ఆడింది. రేచల్ హేహెూ ఫ్లింట్ ట్రోఫీ అవార్డును 2017 నుంచి ప్రకటిస్తున్నారు. ఎలిసీ పెర్రీ(ఆస్ట్రేలియా), స్మృతి మందాన(ఇండియా), స్కీవర్ బ్రంట్(ఇంగ్లండ్) ఇప్పటి వరకు ఈ అవార్డును గెలుచుకున్నారు. రేచల్ అవార్డును గెలుచుకున్న తొలి కివీస్ ప్లేయర్‌గా కెర్ నిలిచింది. ఐసీసీ మహిళా క్రికెటర్ అవార్డును కూడా గెలవడం కివీస్ క్రికెటర్‌కు ఇదే మొదటిసారి. 2024లో 9 వన్డేలు ఆడిన కెర్.. వాటిల్లో 33 సగటుతో 264 రన్స్ చేసింది. ఆ ఫార్మాట్‌లో 14 వికెట్లు కూడా తీసింది. టీ20 మ్యాచుల్లో అద్భుత ప్రదర్శన ఇచ్చిన కెర్%ౌ% 18 మ్యాచుల్లో 387 రన్స్ స్కోర్ చేసింది. ఆ తర్వాత 29 వికెట్లను కూడా తీసుకున్నది. మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో అత్యధికంగా 15 వికెట్లు తీసుకున్నది.

## తెలుగులో ఫ్లాప్.. హిందీలో పూరీ జగన్నాథ్-రామ్ టీంకు డబుల్ ఇస్మార్ట్ సర్‌ప్రైజ్

పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని టైటిల్ రోల్‌లో నటించిన సీక్వెల్ ప్రాజెక్ట్ డబుల్ ఇస్మార్ట్ కావ్య థాపర్ హీరోయిన్‌గా నటించింది. 2024 ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. కొన్ని సినిమాలు తెలుగులో అట్టర్ ఫ్లాప్‌గా నిలిచినా.. హిందీలో మాత్రం బ్లాక్ బస్టర్‌గా నిలుస్తుంటాయి. ఇప్పుడు డబుల్ ఇస్మార్ట్ కూడా ఇదే లైన్‌లోకి వచ్చేసింది. రామ్ పోతినేని-పూరీ టీంలో జోష్ నింపే క్రేజీ వార్త ఒకటి బయటకు వచ్చింది. ఇస్మార్ట్ శంకర్ హిందీ డబ్బింగ్ వెర్షన్ ఆన్‌లైన్‌లో అద్భుతమైన రెస్పాన్స్ రాబట్టుకుంది. ఈ చిత్రాన్ని యూట్యూబ్‌లో RKD Studios రిలీజ్ చేయగా.. 100 మిలియన్లకుపైగా వ్యూస్, 1 మిలియన్ లైక్స్ తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఫెయిల్యూర్‌తో నిరాశలో మునిగిపోయిన పూరీ టీంకు ఇది ఖచ్చితంగా బూస్ట్ ఇచ్చే విషయమే అని చెప్పొచ్చు. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటించగా.. షాయాజీ షిండే, అలీ, గెటప్ శ్రీను ఇతర కీలక పాత్రల్లో నటించారు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిన ఈ మూవీకి మణిశర్మ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. రామ్ పోతినేని ప్రస్తుతం మహేశ్ బాబు పీ డైరెక్షన్‌లో రాపో 22లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ దశలో ఉంది.



## మోహన్‌లాల్‌తో.. మాళవిక రొమాన్స్

సోషల్ మీడియాలో ఎప్పటికపుడు కొత్త కొత్తగా ట్రెండీ లుక్‌లో మెరిసిపోతూ అభిమానులు, ఫాలోవర్లకు నిద్రపట్టకుండా చేస్తుంది మలబారు సోయగం మాళవిక మోహనన్ ఈ బ్యూటీ ప్రస్తుతం గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్‌తో కలిసి రాజాసాబ్ సినిమాలో నటిస్తుందని తెలిసిందే. తొలిసారి తెలుగులో నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. తాజాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ బ్యూటీ కెరీర్‌లో తొలిసారి ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేసేందుకు రెడీ అయింది. మాళవిక మోహనన్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ మోహన్‌లాల్ హృదయపూర్వంలో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని ఇండస్ట్రీ సర్కిల్ సమాచారం. మాళవిక మోహనన్ ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేయడం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని సత్యన్ అంథిక్కడ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీలో సంగీత, సిద్ధిఖీ, సంగీత్ ప్రతాప్, నిషాన్, లలు అలెక్స్, జనార్ధనన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 10 నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.






# వార్ 2లో మహేశ్ బాబు?

గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ కాంబోలో వస్తోన్న ప్రాజెక్ట్ వార్ 2. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో స్పై జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ గురించి ఆసక్తికర వార్త రౌండప్ చేస్తోంది. మూవీ లవర్స్, అభిమానులకు థ్రిల్లింగ్ ట్విస్ట్ ఇచ్చేలా టాలీవుడ్ స్టార్ యాక్టర్ మహేశ్ బాబు కూడా ఈ సినిమాలో భాగం కాబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఇందులో మహేశ్ బాబు నటించడం లేదని, వార్ 2 తెలుగు వెర్షన్‌కు వాయిస్ అందించబోతున్నాడని బీటౌన్ సర్కిల్ టాక్. అంతేకాదు హిందీ వెర్షన్‌కు రణ్‌బీర్ కపూర్ వాయిస్ అందించబోతున్నాడట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని తెలుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే వార్ 2 జూనియర్ ఎన్టీఆర్-మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న రెండో సినిమా కానుంది. మహేశ్ బాబు ఇప్పటికే తారక్ నటించిన బాద్ షా సినిమాకు వాయిస్ ఓవర్ అందించాడని తెలిసిందే. ఇప్పటికే మేకర్స్ షేర్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వార్ 2లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# గెట్ రెడీ ఫ్యాన్స్

## పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు నుంచి అదిరిపోయే వార్త

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు వస్తున్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు  జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేశారని తెలిసిందే. ఈ పాటను పవన్ కల్యాణ్ పాడగా.. దీనికి సంబంధించిన బీటీఎస్ వీడియోను జనవరి 29 మధ్యాహ్నం 2 గంటలకు లాంచ్ చేయనున్నట్టు డబ్బింగ్ స్టూడియో స్టిల్ షేర్ చేశారు. ఏం గుల్పామ్ ఏం గురాయించి చూస్తున్నవ్ భయపెట్టనీకా..? ఓహో చాలా మందిని చూసినాంలే బిడ్డా. హే మునిమాణిక్యం చూసినవా.. గురాయించి చూస్తుండు బేటా.. మన లెక్క తెల్వదు.. వినాలి.. వీరమల్లు మాట చెబితే వినాలి.. అంటూ తెలంగాణ యాసలో పవన్ కల్యాణ్ స్టైల్‌లో సాగుతున్న ఈ సాంగ్ లిరిక్స్ అభిమానులను థ్రిల్ చేస్తున్నాయి. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com